




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 03 డిసెంబర్ 2025


# ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అభివృద్ధితో తెలంగాణ అగ్రగామిగా ఎదుగుదల.. సీఎం రేవంత్ రెడ్డి




-పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్ఫూర్తితో పని చేస్తున్నాం

-సీతారామ ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులు పూర్తి చేస్తాం

-డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## నిబంధనల మేరకు అత్యధిక పరిహారం...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-సింగరేణి మండలం బాజు మల్లాయి గూడెం, రేలకాయపల్లి గ్రామాలలో భూ సేకరణ పరిహారం నిర్ధారణకు రైతులతో చర్చించిన జిల్లా కలెక్టర్

6లో



## నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు

-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ

-కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి



ఖమ్మం (సూర్య బ్యూరో):
జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు నూతి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా మాట్లాడుతూ... డిసిసి అధ్యక్షులుగా పదవీ బాధ్యత చేపట్టే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై ఆశీర్వదించిన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా

2లో

## ఘనంగా యస్.బి.ఐ.టి. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. ధాత్రి జన్మదిన వేడుకలు






2లో

# దివ్యాంగులకు అండగా... అన్నపూర్ణ

- వికలాంగులకు ఆదర్శంగా నిలిచిన యువతి
- దివ్యాంగులకు వరంగా అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్
-అనేకమంది వికలాంగులకు చేయూత






పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
డిసెంబర్ 3 వికలాంగుల దినోత్స వం. దివ్యాంగులకు దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆదర్శంగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనం.. ఆమె ఒక దివ్యాంగురాలు. పోలియో వ్యాధి సోకి ఆమె రెండు కాళ్ళు సచ్చుపడి నడవలేని పరిస్థితి. అక్కడే ఆగిపోకుండా పోలియో వ్యాధిని సవాల్ చేస్తూ ఆమె జీవితంలో ముందుకు సాగి ఎదిగింది దివ్యాంగులకు అమ్మయింది.

ఆమే జోనేబోయిన అన్నపూర్ణ. పేరుకు తగ్గట్టే వికలాంగులకు అన్నపూర్ణ అయింది. మండాలపాడు గ్రామానికి చెందిన అన్నపూర్ణ ఒక పేద కుటుంబంలో జన్మించింది. చిన్న తనంలో పోలియో వ్యాధి వచ్చి రెండు కాళ్ళు చచ్చు పడి పోయాయి. ఆడుతూ పాడుతూ గడపాల్చిన బాల్యం భారంగా గడిచింది. ఊహ తెలిసాక తాను నడవలేనని గ్రహించింది. అయినా ఆమె ఎప్పుడూ ధైర్యం కోల్పోలేదు.. కుంగిపోలేదు. ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకు

2లో

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం (సూర్య బ్యూరో):
సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధ నల మేరకు అత్యధిక పరిహారం ఇవ్వడానికి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో సీతారా మ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ పరిహారం నిర్ధారణ కు సంబ ంధిత రైతులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించామని అన్నారు. ప్రాజెక్ట్ రావాలని, అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి, భూసేకరణ చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ప్రాజెక్టుతో సాగునీరు అంది, అక్కడి భూములు సారవంతం అవుతాయన్నారు. ఉన్నదాంట్లో మంచి రేటు ఇచ్చే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. బాజుమల్లాయి గూడెం గ్రామంలో ఎకరానికి 2 లక్షల 70 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 40 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 10 లక్షల 80 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించగా, ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 64 వేల రూపాయలు కలిపి మొత్తం 11 లక్షల 44 వేలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపామని, అదేవిధంగా రేలకాయపల్లి గ్రామంలో ఎకరానికి 2 లక్షల 92 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 85 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 11 లక్షల 70 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించగా, ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 70 వేల 390 వేల రూపాయలు కలిపి మొత్తం 12 లక్షల 40 వేల 390 రూపాయలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపామని, దీనికి రైతులు మరింత పెంచాలని కోరారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్లు, చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణాలకు సెపరేట్ గా పరిహారం అందిస్తామని అన్నారు. కలెక్టర్ గా తనకున్న అధికారాలు, ప్రభుత్వ నిబంధనల మేరకు గరిష్ట పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు, భూ నిర్వాసిత రైతులందరూ అంగీకరించి, భూ సేకరణకు సహకరించాలని, ప్రభుత్వం నుండి పరిహారం త్వరితగతిన అందేలా చూస్తానని కలెక్టర్ అన్నారు. సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ తమ భూముల్లో సుబాబుల్ పంట వేశామని, పంట చేతికి వచ్చే సమయానికి, భూములను కోల్పోవడం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని అన్నారు. సుబాబుల్ పంట జీవితకాలాన్ని పరిగణలోకి తీసుకుని తదనుగుణంగా పరిహారం ఇవ్వాలన్నారు. భూమిలో ఉన్న పైప్ లైన్, చెట్లు, ఇతర పరికరాలు, డ్రిప్ సిస్టం వివరాలు సరిగ్గా నమోదు చేసి పరిహారం అందించాలని అన్నారు. అందరికి ఒకేసారి పరిహారం అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ భూ సేకరణ అధికారులు, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు

మొదటిపేజీ తరువాయి

శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి , మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి సభ్యులు అధ్యక్షులు మహ్మద్ జావేద్ కు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి కు, కార్పొరేషన్ లు చైర్మన్ లు రాయల నాగేశ్వర్ రావు, నాయుడు సత్యనారాయణ,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య కు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు అనుబంధ సంఘ అధ్యక్షులకు, పెద్ద ఎత్తున హాజరైన పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ కంచుకోట అని స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు రుజువు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పథకాలు నేడు సజీవ సాక్షాలుగా ఉన్నాయని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ అభ్యర్థి తోనే సాధ్యం అవుతుందని అన్నారు. అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాను రోల్ మోడల్ గా మరోసారి నిలపాలని కోరారు.

# దివ్యాంగులకు అండగా... అన్నపూర్ణ



మొదటిపేజీ తరువాయి

సాగించింది. దివ్యాంగుల కష్టం తెలిసిన ఆమె తనలాంటి వారికి అండగా నిలవాలని నిశ్చయించుకుంది. తనకు ఉన్న దానిలోని సహాయం అందించాలన్న సంకల్పంతో జోనె బోయిన అన్నపూర్ణ ట్రస్ట్ స్థాపించి వికలాంగులకు సాయం చేస్తుంది. చదువుకోవాలన్న కోరిక చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకో వాలన్న లక్ష్యం ఆమె అంగవైకల్యాన్ని అన్న సంగతిని మరిపించింది. చదువుకోవాలన్న అన్నపూర్ణ పట్టుద లను గ్రహించిన కొండపల్లి సుబ్బారెడ్డి అనే నాటి ఉపాధ్యాయుడు ప్రాథమిక విద్యకు అన్నపూర్ణ తల్లి దండ్రులను చెప్పి ఒప్పించి కొనసా గించారు. హై స్కూల్ చదువుకు నాటి పెనుబల్లి మండల ఎంపీడీవో విద్యాచందన ట్రై సైకిల్ వితరణ చేసి ప్రోత్సహించడంతో హై స్కూల్విద్యను పూర్తి చేసింది. అనంతరం బిఎస్సి డిగ్రీని పూర్తి చేసింది. తల్లి దండ్రులకు భారం కాకుండా వారిపై ఆధారపడకుండా స్వశక్తి జీవితంలో నిలబడాలన్న ఆమె పట్టుదలకు మొదటి అడుగుగా కంప్యూటర్ లో శిక్షణ పొంది ప్రావీణ్యం పొందింది. కంప్యూటర్ లో శిక్షణలో ప్రతిభను గుర్తించి ఒక లారీ ట్రాన్స్పోర్ట్ లో కంపెనీలో చాగర్లమూడి సాంబశివ రావు, పొట్లూరి విజయ్ కుమార్, చనుమోలు నాగమల్లేశ్వరావులు అకౌంటెంట్గా ఉద్యోగం కల్పించారు. వారి తోడ్పాటు, సహకారంతో తన ఉద్యోగంలో ప్రావీణ్యం సాధించింది. అప్పటి నుండి ఎదురు చూడకుండా ఆమె జీవితంలో నిలదొక్కుకుని తన సంపాదనలో సగ భాగాన్ని తనలాంటి వారికోసం వారి కష్టాలు తెలిసిన అన్నపూర్ణ తన పేరు మీద జోనేబోయిన అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించింది. దివ్యాంగులకు సహాయం చేస్తుంది. వికలాంగులను ఆదుకుంది. అలాగే ఇతర సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రశంసలు పొందుతుంది. ఇప్పటి వరకు అనేక మంది పేద దివ్యాంగులకు ట్రై సైకిల్ ను అందించింది. కరోనా సమయంలో పేదలకు నిత్యవసర వస్తువులను అనేక గ్రామాలలో పంపిణీ చేశారు. దివ్యాంగురాలు అయిన అన్నపూర్ణ దివ్యాంగులకు, పేదవారికి సహాయం, చేయూత అందిస్తూ, దివ్యాంగులకు మనోధైర్యాన్ని కనిపిస్తూ ఆమె చేస్తున్న సేవలను మానవతావాదులు, రాజకీయ ప్రముఖులు, మండల ప్రజానీకం, ప్రశంసిస్తున్నారు. వికలాంగుల దినోత్సవం సందర్భంగా జోనేబోయిన అన్నపూర్ణ శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఘనంగా యస్.బి.ఐ.టి. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.ధాత్రి జన్మదిన వేడుకలు





ఖమ్మం (సూర్య బ్యూరో):
స్వర్ణభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) అటానమస్. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి జన్మదినాన్ని మంగళ వారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ డా. ధాత్రి స్వయం పర్యవేక్షణలో నడిపించబడుతున్న కళాశాల ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగము సాధించిన విశేష విజయాలను ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం 400 పైగా ప్లేస్మెంట్స్, కార్పొరేట్ కంపెనీల స్కిల్ ట్రెనింగ్స్, పారిశ్రామిక ఇంటర్న్ షిప్స్ సి.ఆర్.టి. ప్రోగ్రామ్స్ లో తనదైన ముద్ర వేసారని తెలిపారు. ఇటీవల ఐ.బి.యమ్. వారు 2025-26 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో బెటర్ పెర్ఫార్మింగ్ ఇన్స్టిట్యూషన్ గా యస్.బి.ఐ.టి. కి అవార్డు ప్రధానం చేయటం, మరియు ఐ.సి.టి. వారిచే ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు పొందటం కళాశాల ప్రతిష్టను మరింత పెంచిందని తెలిపారు. కళాశాలకు యు.జి.సి వారి ద్వారా వచ్చిన 10 సంవత్సరాల అటానమస్ హోదా అనుగుణంగా వ్యాల్యూ యాడెడ్ మరియు యాడ్ఆన్ కోర్సులను నిర్వహిస్తున్నట్లు దానిలో భాగంగా 55 మంది విద్యార్థులు ప్రముఖ సర్వీస్ నౌ సర్టిఫికేషన్స్ సాధించటం మా శ్రమకు నిదర్శనమని చెప్పారు. కళాశాల వైస్ చైర్మన్ శ్రీచైతన్య డా౹౹ ధాత్రికి శుభాకాంక్షలు తెలియచేస్తూ సంస్థ పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత, సేవలను ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి కోసం డా. ధాత్రి చేస్తున్న కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు కోడింగ్, సి.ఆర్.టి. ట్రైనింగ్, ఉద్యోగ నైపుణ్యాలను అందించటంలో అత్యుత్తమ నిపుణులైన ట్రైనర్స్ ను ఏర్పాటు చేసి కళాశాలకు ప్లేస్మెంట్స్ అందించటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.
కళాశాల సీనియర్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీ గ్లోరి తమ పూర్వ విద్యార్థి అయిన ధాత్రిని అభినందిస్తూ మెడికల్ పీ.జి పూర్తి చేసి ప్లేస్మెంట్స్ నిర్వహణలో కళాశాలను ముందుకు తీసుకెళ్ళడం చూసి గర్వంగా ఉందన్నారు. తదనంతరం నిర్వహించిన కళాశాల పురోగతిని, అభివృద్ధి కార్యక్రమాలను యస్.బి.ఐ.టి. సక్సెస్ మీట్ 2025 లో ప్రదర్శించారు. కళాశాల సిబ్బంది, శ్రేయోభిలాషులు, బంధుమిత్రుల మధ్య కేక్ కటింగ్, శుభాకాంక్షలు,అభినందనలతో ఈ వేడుకలు ఉల్లాసంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, విభాగాధిపతులు డా. అమిత్ బింధాజ్, డా. చరణ్ సింగ్, డా. సుప్రియ, డా. స్ఫూర్తి, డా. పద్మావతి, డా. మురళీ మోహన్, డా. ప్రభాకర్, టి.పి.ఒ. యస్. సవిత పాల్గొన్నారు.

# విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్యకు పిఆర్టియు నాయకులు వినతి పత్రం



ఖమ్మం (సూర్య బ్యూరో):
హైదరాబాద్ డిఎస్సి కార్యాలయంలో విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య కు పిఆర్టియు నాయకులు వినతి పత్రాన్ని అందించారు . రాష్ట్రస్థాయిలో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక ఫిజికల్ డైరెక్టర్ అదేవిధంగా ఈ మధ్యకాలంలో అప్గ్రేడ్ అయినా ఉన్నత పాఠశాలకు ప్యానల్ గ్రేడ్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని విన్నవించారు . ఈ కార్యక్రమంలో పిఆర్టియు టి ఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి , రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ , మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి , ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 03 డిసెంబర్ 2025

# బీసీల రిజర్వేషన్లు, రైతు సమస్యలపై

## కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాలపై మండిపడ్డ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**ఖమ్మం సూర్య బ్యూరో/ వైరా మేజర్ న్యూస్:-**

ఖమ్మం జిల్లాలో నాలుగు సార్లు ముఖ్యమంత్రి పర్యటనకు ఖర్చుయినంత డబ్బు కూడా ఖమ్మం జిల్లా అభివృద్ధి కి కేటాయించలేదు.ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం.. బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి..బీసీలకు న్యాయం చేసినట్లు గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేవలం 9% సీట్లు కేటాయించటం సిగ్గుచేటు వైరా పర్యటనలో భాగంగా మంగళవారం వైరా మండలంలోని కే.జీ. సిరిపురం గ్రామంలో కామినేని శ్రీనివాస్ గారి నివాసంలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ.....స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా జరగాలని, అయితే అధికార కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోందని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తీవ్రస్థాయిలో విమర్శించారు.ఎన్నికల్లో విజయం కోసం అధికార పార్టీ ప్రతిపక్ష నాయకులపై ఒత్తిడి తీసుకురావడం, నామినేషన్లు విత్‌డ్రా చేయాలని బెదిరించడం వంటివి గతంలో ఎన్నడూ జరగలేదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బలం లేని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేసి పార్టీ మార్పించడం దౌర్భాగ్యమన్నారు.నేలకొండపల్లి మండలం, శంకరగిరి తండాలో గిరిజన రైతు వీరన్న ఆత్మహత్య చేసుకోవడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, దీనిని లి"ప్రభుత్వ హత్య"లిగా అభివర్ణించారు.రుణమాఫీ పూర్తిగా జరగకపోవడం, కౌలు రైతులకు ప్రభుత్వ భరోసా లేకపోవడం వంటి కారణాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, దీనికి జిల్లా మంత్రులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పత్తికి కనీస మద్దతు ధర (MSP) లేక, మార్కెట్లపై ప్రభుత్వానికి నియంత్రణ లేకపోవడం రైతులు కష్టపడి పండించిన పత్తిని కారు చౌకగా అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ నైజాన్ని, మోసాలను ప్రజలందరూ అర్థం చేసుకుని, బీసీలను, రైతులను, మహిళలను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని మీడియా సమావేశం ద్వారా జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల రవి, వనమా విశ్వేశ్వరరావు, శెట్టిపల్లి శ్రీనివాస్, బొడ్డు రామకృష్ణ, మాదినేని ప్రసాద్, వాజినేపల్లి చక్రవర్తి, బొడ్డు నాగ ప్రతాప్, దమ్మలపాటి బసవయ్య, నారపోగు కృష్ణార్జునరావు, పరుచూరి రామారావు, బొడ్డు రంగా, అయినాల కనకరత్నం, నారపోగు అయోధ్య రామయ్య, పుచ్చకాయల బాబు, ఆదిబండ్ల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు పాఠశాలకు దక్కిన అరుదైన గౌరవం





**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 2 :**

మండల చెన్నూరు ప్రాథమిక పాఠశాలకు మరొక అరుదైన గౌరవం దక్కింది జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎస్ ఎచ్ వి ఆర్ ( స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయం రేటింగ్) సర్వేలో 5 స్టార్ రేటింగ్ సాధించి జిల్లా స్థాయిలో అవార్డు పొంది రాష్ట్రస్థాయి రేటింగ్ కు అర్హత పొందింది మంగళవారం ఖమ్మం కలెక్టరేట్లో జరిగిన అవార్డు ప్రధానోచో కార్యక్రమంలో సర్టిఫికెట్ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ద్వారా ఉపాధ్యాయులు దంతాల సుధాకర్ అందుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మందడపు రమాదేవి ఉపాధ్యాయులు జి సీతారాం డి సుధాకర్ లను ఆయన అభినందించారు రాష్ట్రస్థాయి పురస్కారాన్ని కూడా పొందాలని ఆ విధంగా కృషి చేయాలని కోరారు పాఠశాలలో 1.త్రాగునీరు 2.టాయిలెట్స్ నిర్వహణ 3 చేతుల శుభ్రత 4 ప్రవర్తన మార్పులు 5 విద్యార్థులు నడవడిక 6 పిషన్ లైఫ్ కార్యక్రమాలు ఈ ఆరు అంశాలపై 60 ప్రశ్నల ద్వారా సర్వే నిర్వహించి రేటింగ్ ఇచ్చి పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికలో ప్రాథమిక పాఠశాల చెన్నూరు 5 స్టార్ రేటింగ్ తో 95.83 మార్కులు సాధించి జిల్లా స్థాయి అవార్డు పొంది రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక కాబడింది విషయం తెలుసుకున్న చెన్నూరు గ్రామ ప్రజలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# జీపీవోఓఏటీజీ ఖమ్మం జిల్లా కమిటీ ఏకగ్రీవం...

**-జీపీవోలు ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలి..!**
**-టీజీటీ ఏ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కోట రవికుమార్..**
**-జీపీవోల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ" ఏర్పాటు.. టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తూమాటి శ్రీనివాస్..**
**-జీపీవోఓఏటీజీ జిల్లా అధ్యక్షులుగా చీమల నాగేంద్ర బాబు, , మహిళా విభాగం అధ్యక్షులుగా పడిగా హైమావతి ఎన్నిక**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి కో కన్వీనర్ కే రామకృష్ణ తెలంగాణ గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు సూచనల మేరకు గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఖమ్మంలో ఘనంగా జరిగింది. టి జి టి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోట రవికుమార్ టిజిటిఏ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తోమాటి శ్రీనివాస్ టి జి ఆర్ ఎస్ ఏ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఖమ్మంలోని హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిజిటిఏ బాధ్యులు కోట రవికుమార్ తోమాటి శ్రీనివాస్ టి జి ఆర్ ఎస్ ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి మాట్లాడుతూ...గ్రామ పాలన అధికారులు ప్రజా ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తేనే క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించే బాధ్యత గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తీసుకుంటుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న పరిస్థితి నుంచి ప్రభుత్వ సహకారంతో రెవెన్యూ వ్యవస్థను టి జి ఈ జెఏసి చైర్మన్ వి లచ్చి రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామగ్రామాన పునర్నిర్మాణం చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఉద్యోగస్తులకు మేలు జరగాలంటే సంబంధిత అసోసియేషన్ నాయకుడి పాత్ర అత్యంత కీలకం అన్నారు. నాయకులకు పోరాట పటిమ ఉండాలన్నారు. గతంలో రెవెన్యూ వ్యవస్థ చెల్లాచెదురవ్వడాని అనేక కారణాలు ఉండ వచ్చు, కానీ ఇకముందు రెవెన్యూ వ్యవస్థను కాపాడుకునేందుకు మనందరం సంఘటితం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు. మనందరం ఏకమై మన సమస్యలు పరిష్కరించుకుంటూనే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. రెవెన్యూ శాఖలో నియమకమైన జీపీవోలు అంకిత భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు సూచించారు. జీపీవోలపై ప్రభుత్వం పెట్టిన గురుతర బాధ్యతను అనునిత్యం గుర్తించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ రైతాంగానికి, ప్రజలకు మెరుగైన సేవలను క్షేత్రస్థాయిలోనే అందించాలనే సంకల్పంతో పాటు గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం, పునర్నిర్మాణంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ సహకారం, భూ భారతి చట్టం అమలుతో జీపీవో వ్యవస్థ ఏర్పాటు సాధ్యమైందన్నారు.




జీపీవోల సమస్యలను నాకు వదిలేసి ప్రజల సమస్యల పరిష్కారం బాధ్యత ను జీపీవోలు స్వీకరించాలన్నారు. జీపీవోఓఏటీజీ జిల్లా అధ్యక్షులుగా చీమల నాగేంద్ర బాబు, , మహిళా విభాగం అధ్యక్షులుగా పడిగా హైమావతి ఎన్నికగ్రామ పాలనా ఆఫీసర్స్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లచ్చి రెడ్డి సలహాదారు రామకృష్ణ గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర అద్యక్షులు గరికె ఉపేందర్ రావు గారి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా గ్రామ పాలనా ఆఫీసర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది

**రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి రాచకొండ నాగలక్ష్మి.గౌరవ అధ్యక్షులు షేక్ జానిమియా**

1. జిల్లా అధ్యక్షులు: శ్రీ చీమల నాగేంద్ర బాబు, (ఖమ్మం రూరల్ ),2. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు: శ్రీ మందేరుకల కోటేశ్వర రావు (ఖమ్మం రూరల్) 3. ప్రధాన కార్యదర్శి: శ్రీ కొత్తపల్లి బాలమురళి కృష్ణ (ఖమ్మం అర్బన్ ),4. కోశాధికారి: శ్రీ వజ్జ రామారావు ( కొణిజర్ల )

**అసోసియేట్ ప్రెసిడెంట్**

1. శ్రీ చల్లా శ్రీనివాస రావు ( ఏనుకూరు ),2. శ్రీ మక్కాల శ్రీనివాసరావు (కొణిజర్ల )

**ఉపాధ్యక్షులు.**

1. శ్రీ బానోత్ రామచందర్ రావు ( కొణిజర్ల ),2. శ్రీ టీ.యం.యం. కిశోర్ (కొణిజర్ల ),3. శ్రీ మల్లెంపాటి వెంకటేశ్వర్లు (చింతకాని ),4. 5. శ్రీ కోట నరేష్ (బోనకల్)

**మహిళా అధ్యక్షురాలు:**

1. శ్రీమతి పడిగా హైమవతి (కొణిజర్ల ),శ్రీమతి బానోత్ జమ్ము (తిరుమలాయపాలెం)

**మహిళా ఉపాధ్యక్షురాలు.**



1. శ్రీమతి అంకోలు శ్రీలక్ష్మి (ఖమ్మం అర్బన్ ),2. శ్రీమతి తాటి ఇందిర (కూసుమంచి ),3. శ్రీమతి కుంజ రాధా రుక్మిణి ( వేంసూర్ ),4. శ్రీమతి శ్రీవాణి ( కామేపల్లి ),5. శ్రీమతి బానోత్ స్వప్న (తల్లాడ )

**సహాయ కార్యదర్శి.**

1. శ్రీ ఆది నారాయణ (ముదిగొండ ),2. శ్రీ దన్నూరి బాలరాజు (నేలకొండపల్లి ),3. శ్రీ లకావత్ బంపర్ ( సింగరేణి),4. శ్రీ బానోత్ వస్రామ్ (కూసుమంచి )

**ఆర్గనైజింగ్ సెక్రెటరీ.**

1. శ్రీ పద్ధం వెంగళరావు (సత్తుపల్లి ),2. శ్రీ బానోత్ ప్రసాద్ (రఘునాథపాలెం),3. శ్రీ గూగులోతు బాలాజీ (కూసుమంచి ),4. శ్రీ రాగం కొండల రావు ( ఖమ్మం రూరల్ ), 5. శ్రీ అవులూరి నాగార్జున రెడ్డి ( ఎర్రుపాలెం ), ప్రచార కార్యదర్శి. 1. శ్రీ షేక్ హైమద్ ( ఖమ్మం అర్బన్ ), 2. శ్రీ బాదావత్ సురేష్ ( రఘునాథపాలెం ),3. శ్రీ మోదుగు రవీంద్ర (మధిర ),,4. శ్రీమతి బొల్లేపోగు విజేత ( ముదిగొండ ),,5. శ్రీ బంక భాస్కర్ రావు (వైరా ),సంస్కృతిక కార్యదర్శి,:
1. శ్రీ గోపోజు రాజారత్నం ( రఘునాథపాలెం)
2. శ్రీ ఆర్ వెంకటేశ్వర్లు ( సింగరేణి )

**ఈసీ మెంబర్స్:**

1. శ్రీ రెంటాల బిక్షం (తిరుమలాయపాలెం ),2. శ్రీ వరస నరసింహారావు ( కల్లూరు ),3. శ్రీ గుండమాల రవీందర్ రావు ( పెనుబల్లి ),4. శ్రీ జగన్నాధం భాస్కర్ రావు ( సింగరేణి ),5. శ్రీ బరిగెల లాలయ్య (కామేపల్లి ),6. శ్రీ వాంకుడోత్ రమేష్ (తల్లాడ ),7. శ్రీమతి కురసం అనంతమ్మ (ఏనుకూరు ),8. శ్రీ కనకం భూపతి రావు (తిరుమలాయపాలెం ),తదితరులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జిపిఓలు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని**






**ఖమ్మం (సూర్య బ్యూరో)**

:రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ, దాఖలైన నామినేషన్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండవ విడత నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కూడా తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు. ఖమ్మం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నట్లు, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మొదటి దశ నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు.

ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఎన్నికలతో ముడిపడిన అంశాలపై వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు మొదటి రాండమైజేషన్ పూర్తి చేశామని, రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని, అవసరమైన బ్యాలెట్ బాక్సులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ స్ జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాల న్నారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ఎస్ టి టీములు పనిచేస్తున్నాయన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పి సిఇఓ దిక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, సిపిఓ శ్రీనివాస్, డిసిఓ గంగాధర్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవం





**మధిర, సూర్య మేజర్ న్యూస్**

మధిర పట్టణంలోని లడక బజార్ అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథం పై ఉంచి అయ్యప్ప స్వాములు భజనలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. స్వామివారి ఆలయాన్ని నిర్మించి 18 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ పల్లి వేట కార్యక్రమంలో కేరళ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన వాయిద్య బృందాలు, డీజే వాహనం కోలాట బృందాలు, మహిళలు, మాలదారులు స్వామివారి పాటలతో పురవీధులలో స్వామి వారి పల్లివేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి గ్రామోత్సవం సందర్భంగా స్థానిక లడక్ బజార్ దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామివారి ఆలయం వద్ద నుండి రైల్వే గేట్ వరకు మామిడి తోరణాలు కొబ్బరి ఆకులు అరటి బోదేలు కాషాయ త్వరణాలతో అందంగా అలంకరించారు. గ్రామోత్సవం అనంతరం తిరిగి స్వామివారి ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ మండపంలో ఉంచి పల్లికురుప్ప( శయ్య ) కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారితో పాటు మాలదారులు, భక్తులు ఆలయ మండపంలో నిద్ర చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, చెరుపల్లి శ్రీధర్, పాసికంటి గాంధీ, భాస్కర్ స్వామి తో పాటు పెద్ద ఎత్తున అయ్యప్పలు భక్తులు పాల్గొన్నారు.

# జింకలపై కాల్పులు జరిపిన వేటగాళ్లు అరెస్ట్

**– వన్యప్రాణుల వేటగాళ్ల అరెస్టు రిమాండ్ తరలింపు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్కులో అటవీ ప్రాంతంలో అక్రమ వేట కార్యకలాపాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా, జిల్లా టాస్క్ ఫోర్స్ సత్తుపల్లి అటవీ శాఖ అధికారులు సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐ ఎఫ్ ఎస్, ఎఫ్ డీ ఓ మంజుల, ఏ సి ఆఫ్ నేతృత్వంలో సంయుక్తంగా ప్రత్యేక దాడి నిర్వహించారు.ఈ దాడులలో, అధికారులు నేరస్థులను గుర్తించి అరెస్టు చేశారు. అక్రమ వేటకు సంబంధించిన కీలక ఆధారాలను పొందారు. ఈ కేసులో ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. టీ జి ఫారెస్ట్ యాక్ట్–1967, వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్–1972లోని సంబంధిత విభాగాల కింద వారిపై కేసులు నమోదు చేయబడ్డాయి. ప్రాథమిక దర్యాప్తులో, ఈ అక్రమ వేట సంఘటన లో మరికొంతమంది పాల్గొన్నట్లు తేలింది. వారిని గుర్తించి అరెస్టు చేయడానికి తదుపరి, కొనసాగుతున్న విచారణ జరుగుతోంది. అరెస్టు చేసిన నిందితులను సత్తుపల్లి ఎఫ్డిఓ కార్యాలయంలో హాజరుపరిచి, చట్టపరమైన విధానాల ప్రకారం కోర్టులో హాజరుపరిచారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి – ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, సత్తుపల్లి ఆదేశాల మేరకు నిందితులను 12.12.2025 వరకు రిమాండ్‌కు తరలించారు.ఈ కేసు లో టవీ శాఖ సిబ్బంది టాస్క్‌ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు,...అక్రమ వేట, అడవి జంతువులను చంపడం, అటవీ వనరులను నాశనం చేయడం వంటి చర్యలపై అటవీ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్, ఖమ్మం తెలిపారు.అటవీ ప్రాంతాల్లో ఇలాంటి అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ సిబ్బంది కి తెలియజేయాలని ప్రజలకు తెలిపారు.

# ఐక్య క్రిస్మస్ వేడుకలకు మంత్రి పొంగులేటికు ఆహ్వానం

**-ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్**

**కల్లూరు డిసెంబర్2(సూర్యన్యూస్)**

కల్లూరులో డిసెంబర్ 9న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాలకు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని రావాలని నారాయణపురం తన నివాస గృహంలో ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ తన బృందముతో ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ఐక్య క్రిస్మస్ సంబరాలకు అంతర్జాతీయ సువార్తికులు యంగ్ హెూలీ టీం వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ వెస్లీ రానున్నారనీ తెలిపారు. ఏఐసీసీ నాయకులు ప్రేమ పూర్వక ఆహ్వానాన్ని అందించడంతో వారు సానుకూలంగా స్పందించి క్రిస్మస్ సంబరాలకు వస్తానని వారు చెప్పడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షులు టి ఎబినేజర్, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ దయాకర్, ప్రధాన కార్యదర్శి మోదుగు జాన్ పరంజ్యోతి, సలహాదారులు తెల్లూరి సంజీవరావు, సుందర్ రాజు, సమర్పణ పాల్, జీవన్ కుమార్, ఐక్య క్రిస్మస్ సంబరాల కోశాధికారి ఆదూరి రాజశేఖర్ పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి పట్టణంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించే కార్యక్రమములో బాగంగా మంగళవారం స్థానిక గుడిపాడు రోడ్డులో ఉన్నా మైనారిటీ గురుకుల కళాశాల యందు సత్తుపల్లి అగ్నిమాపక స్టేషన్ అధికారి వై.వెంకటేశ్వర్ రావు అధ్వర్యంలో విద్యార్థులకు, కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బందికి మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రమాదాలకు కారణాలు, నివారణ మరియు ప్రతిస్పందన ఏదైనా అగ్నిప్రమద అత్యవసర పరిస్థితిలో అప్రమత్తంగా మరియు బాధ్యతాయుతంగా ఎలా వ్యవహరించడం అలాగే వంట గదిలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా ఈ కార్యక్రమంలో నొక్కి చెప్పారు.అగ్నిమాపక భద్రతా నియమాలు మరియు నిబంధనలపై ప్రజెంటేషన్, అగ్నిమాపక పరికరాలు మరియు కళాశాలలో ఉన్నా ఫైర్ సేఫ్టీ సెలెండర్స్ యొక్క ఉపయోగం ఇతర పరికరాల ప్రదర్శన మరియు వాటి తరలింపులను మాక్ డ్రిల్ లో విద్యార్థులకు వివరించిచారు అనంతరం ఈ కార్యక్రమాం గురించి కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య మట్లాడుతు అగ్ని భద్రతపై జ్ఞానం మరియు నైపుణ్యాలు విద్యార్థులు జీవితంలో ఎంతో సహాయపడుతుందని ప్రజలను రక్షించడానికి ప్రమాదాలను లెక్క చేయని అగ్నిమాపక సిబ్బంది నిస్వార్థ సేవకు సెల్యూట్ అని ప్రశంసించారు.ఈ కార్యక్రమములో అగ్నిమాపక సిబ్బంది ఇ.రమేష్ బాబు, ఎం. మోషేబాబు , వై. అనిల్‌కుమార్, కె. బాబురావు పాల్గొన్నారు .

# ఎదురెదురుగా రెండు బైకులు ఢీ

**– ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పెనుబల్లి మండలంలో పెనుబల్లి వద్ద రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలోని కొత్తగూడెం రోడ్డులో పెట్రోలు బంక్ వద్ద రెండు బైకులు ఢీ కొట్టుకోవడంతో ప్రమాదం చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం ఎడ్ల బంజర గ్రామానికి చెందిన కంబాల వెంకటేశ్వరరావు విఎం బంజర్ నుండి ఎడ్ల బంజర్ గ్రామానికి వెళుతుండగా పెట్రోల్ బంకులో బైక్ లో పెట్రోల్ కొట్టించుకుని వెళుతుండగా కల్లూరు మండలం ఎర్ర బంజర్ గ్రామానికి చెందిన రాజారావు, ఓరుగంటి పుల్లారావు కొత్తగూడెం వైపు నుండి విఎం బంజర వైపు బైక్ పై వెళుతుండగా రెండు బైకులు ఢీకొట్టుకోవడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 కి సమాచారం అందించడంతో హుటాహుటిన క్షతగాత్రులను వాహనంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎడ్ల బంజర గ్రామానికి చెందిన కంబాల వెంకటేశ్వరావు తలకి బలమైన గాయమై పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య కోసం ఖమ్మం తరలించారు. ఈ ఘటనపై వియ్యం బంజర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నేటి నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల పర్వం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లకు పోటీ చేసేందుకు నేటి నుండి నామీనేషన్ స్వీకరణ క్రియ ప్రారంభం కానుంది. డిసెంబర్ 17 న జరగనున్న పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు నామీనేషన్ల పర్వం నేటి నుండి మొదలు కానుంది. మంగళవారం ఉదయం పదిన్నర నుండి శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు జరగనుంది. మండలంలో మొత్తం 32 పంచాయతీలకు గాను 290 వార్డు మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఎన్నికల అధికారులు నామినేషన్ కేంద్రాల్లో అన్ని రకాల ఏర్పాట్లను మంగళవారం సాయంత్రానికి పూర్తి చేశారు. మండలంలో మొత్తం తొమ్మిది నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో సాయంత్రం 5 గంటలకు నామినేషన్ కేంద్రం ప్రాంగణంలో ఉన్న అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు అనుమతిస్తారు. అభ్యర్థులతో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉన్నట్లు అధికారులు తెలిపారు. లింగగూడెం, పెనుబల్లి, తాళ్లపెంట, లంకపల్లి, రామచంద్రరావుబంజర్, తెలగవరం, చింతగూడెం, బయ్యనగూడెం, కోండ్రుపాడు, పంచాయతి కార్యాలయాల్లో నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీలు గుంపులు గుంపులుగా రాకుండా శాంతి పద్ధతులకు భంగం కలగకుండా ఎన్నికల అధికారులకు సహకరించాలని పోలీస్ శాఖ సూచించింది. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద విధించిన నిబంధనలను పోలీసు సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తం: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిపోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆటోల ద్వారా మైక్ ల ద్వారా మాల్స్, రైల్వే స్టేషన్స్ బస్టాండ్, రద్దీ ప్రాంతాలలో సైబర్ నేరాలపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు ప్రధనంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిదంగా నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్లు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని, వాట్సాప్. టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ..మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి మోసపురిత ఆఫర్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మోసగాళ్లు పెద్ద కంపెనీ %ఖ్రూా% వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వెబ్ సైట్ లు సృష్టిస్తారు. ఆ లింక్ లేదా ఫారమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్ వివరాలు, Aadhaar, PAN లేదా UPI ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసేసి మాయం అవుతారు.కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్లు లేదా రసీదులు కూడా పంపి మోసం చేస్తారు. సోషల్ మీడియా, వ్యక్తిగత మెసేజ్ ల ద్వారా వచ్చిన IPO ఆఫర్లను నమ్మవద్దని, ఎవరైనా ముందుగా "అడ్వాన్స్ పేమెంట్" లేదా "రిజిస్ట్రేషన్ ఫీజు" అడిగితే డబ్బు పంపవద్దని సూచించారు. తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు లేదా టెలిగ్రామ్ ఛానెల్ ల ద్వారా "రోజుకు వేలల్లో లాభం", "100% రిటర్న్" అంటూ ప్రకటనలు చేస్తారు. మొదట యాప్ లేదా వెబ్ సైట్లో రిజిస్టర్ చేయమని చెబుతారని, చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారని అన్నారు. ఆ తరువాత పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహిస్తారు. విత్ డ్రా చేయాలంటే "ట్యాక్స్", "సర్వీస్ చార్జ్" పేరుతో డబ్బు అడుగుతారు. చివరికి వెబ్ సైట్ లేదా యాప్ యాక్సెస్ నిలిపివేసి, డబ్బుతో మాయమవుతారని అన్నారు. ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయండి.

# మున్సిపాలిటీ కార్మికులు వేతనాల కొరకు నిరవధిక సమ్మె నోటీస్




**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ డిసెంబర్ 2 :**

మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు కొరకు సమ్మె నోటీసులు మున్సిపాలిటీ కమిషనర్ కు మంగళవారం అందించారు. గత ఆరు నెలలుగా మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఆరు నెలలు పూర్తయిన కూడా వేతనాలు అందకపోవటంతో సమ్మె నోటీసును మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ నాగేశ్వరరావుకు కార్మికులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ 79 లక్షలు ఉండగా ఒక్కొక్కరికి 87000 రావాల్సి ఉంది కార్మికులు వేతనాలు రానందున అప్పుల పాలై కుటుంబాలు భారంగా మారాయని గతంలో జిల్లా కలెక్టర్ ,సబ్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే లకు, వినతి పత్రాలు ద్వారా తెలియపరచిన కూడా స్పందన లేకపోవడంతో మంగళవారం నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని సుమారుగా 100 మంది కార్మికులు గత ఆరు నెలలుగా పస్తులు ఉంటూ కుటుంబం గడవక అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నారని 18వ తేదీ నుండి విధులు పూర్తిగా బహిష్కరిస్తూ సమ్మెకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. గత్యంతరం లేక నిరవధిక సమ్మెలోకి వెళ్ళటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామాల దయాకర్ రావు జిల్లా నాయకులు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి కార్యదర్శి వజీర్మియా, ప్రకాష్, చింత పంటి శ్రీను, సుధాకర్, ప్రవీణ్ ,నరసింహారావు యశోద ,సీతమ్మ, చింతపల్లి శీను బాబు గౌడ్ మణిరాజు చార్లెస్చి చిన్న లతోపాటు తదితరులు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్.. బెదిరింపులకు నమ్మొద్దు

**–"ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

డిజిటల్గా అరెస్ట్ చేస్తామని బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోవద్దని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ శిక్షణ కేంద్రంలో 150 మంది విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్వర్డ్లు, బ్యాంక్ వివరాలు, %ఖ్రూ%లను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు.పరిచిత లింక్లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్మెంట్లను తెరవవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, బెదిరింపుల గురించి భయపడవద్దని అన్నారు. డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఇటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు. మీరు ఏదైనా మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిఐ నరేష్ కుమార్ సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ లోకి చేరికలు మొదలవుతున్నాయి. ఈ క్రమంలో కుప్పెన కుంట్ల గ్రామానికి చెందిన కర్నాటి వీర భద్రా రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మంత్రి పోగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నేత మట్టా దయానంద్ సమక్షంలో కాంగ్రెస్ జండా కప్పుకున్నారు. మంత్రి పోగులేటి, దయానంద్ లు పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి విశ్వనాధ్, అలుగోజు చిన్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 03 డిసెంబర్ 2025


# పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ ఏకగ్రీవం

**-పంచాయతీ ఎన్నికల్లో కీలక పరిణామం**
**- ఆదర్శవంతమైన గ్రామంగా తిమ్మకపేట గ్రామం.**
**- గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం**



**తిరుమలాయపాలెం, సూర్యా మేజర్:-**
గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన కొన్ని రోజులకే కీలక పరిణామం చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లా పోటీ లేకుండానే ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవటమే కాదు.. గెలుపు సంబరాలు కూడా చేసుకున్నారు. మండలం లోని తిమ్మక్కపేట గ్రామంలో సుమారుగా 523 మంది జనాభా, 8 వార్డులు ఉన్నాయి . ఇందులో పురుషుల ఓట్లు 247. మహిళల 276ఓట్లు ఉన్నాయి. కాగా ఈ గ్రామని అభివృద్ధి చేసి చూపిస్తానని, అదే గ్రామానికి చెందిన రేపాకుల సుభద్ర, శివలింగం ముందుకు వచ్చారు.దీంతో పార్టీలతో సంబంధం లేకుండా పార్టీల కతీతంగా రేపాకుల సుభద్ర, శివలింగం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పెద్ద మనిషిగా అందరి సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఉన్నందున ఆయనను సర్పంచ్ గా ఎన్నుకునట్లు గ్రామ పెద్దలు, ప్రజలు పేర్కొన్నారు. మండలంలోనే మొదటి ఏకగ్రీవ పంచాయతీగా తిమ్మకపేట పంచాయతీ నిలిచింది. సర్పంచ్ గా ఎన్నికైన రేపాకుల సుభద్ర, శివలింగం ను పంచాయతీ ప్రజలు అభినందనలు తెలిపారు. పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని ఏకగ్రీవ సర్పంచ్ రేపాకుల సుభద్ర, శివలింగం పేర్కొన్నారు. ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ పెద్దలు.వాలూరి మోహన్ రావు, తిమ్మకపేట మాజీ సర్పంచి సంద్ర వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చుంచు రాములు, పత్తి నాగేశ్వరావు, సంద్ర నరేష్, గుంటూరు శ్రీను, నవీల వీరబాబు తదితరులు.

# లారీ ఢీకొని వస్త్ర వ్యాపారి మృతి....



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం రూరల్‌లారీ ఢీకొని వస్త్ర వ్యాపారి మృతి చెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటి పరిధిలోని గుర్రాలపాడు వద్ద మంగళవారం చోటు చేసుకుంది.రూరల్ పోలీసులు తెలిపిన వివరాలప్రకారం ఖమ్మం పట్టణం,పంపింగ్ వెల్ రోడ్డుకు చెందిన కూరపాటి వెంకటేశ్వర్లు (66) ద్విచక్రవాహనంపై బట్టల వ్యాపారం చేస్తుంటాడు. ఖమ్మం నుండి వెంకటగిరి క్రాస్ రోడ్డు మీదుగా కోదాడ క్రాస్ రోడ్డు వైపు వెళుతుండగా గుర్రాలపాడు ప్రాంతంలోని గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద వెంకటేశ్వర్లు ద్విచక్రవాహనాన్ని లారీ అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు తల లారీ కింద పడటంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్ట నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

# కామ్రేడ్ యరమల వెంకటనారాయణరెడ్డి మృతి,ఘన నివాళులర్పించిన

**-రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వరరావు, మడిపల్లి గోపాలరావు,**



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
భీమవరం గ్రామంలో సిపిఎం పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేశారని కడవరకు తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి అసువులు బాసిన అమరవీరుడు కామ్రేడ్ వెంకటనారాయణరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పేర్కొన్నారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామ సీపీయం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఉప సర్పంచ్,సొసైటీ డైరెక్టర్, పాల కేంద్రం అధ్యక్షులు, మాజి శాఖ కార్యదర్శి కామ్రేడ్ యరమల వెంకట నారాయణరెడ్డి గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం మృతి చెందారు.సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు నారాయ ణరెడ్డి మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే భీమవరం గ్రామ చేరుకుని భౌతికకాయాన్ని సందర్శించి వెంకటనారాయణరెడ్డి మృత దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసిన వ్యక్తి అని ఆయన మరణం తీరని లోటన్నారు.సిపిఎం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల కోసం నిత్యం పనిచేసిన వ్యక్తిని గ్రామంలో అనేక పదవులు చేపట్టి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కరం కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య ఎన్టీఆర్ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గువ్వల సీతారెడ్డి,గంపలగూడెం మండల కార్యదర్శి వెంకటరెడ్డి, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల. శ్రీనివాసరెడ్డి, సిపియం పార్టీ సీనియర్ నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,మండల కమిటీ సభ్యులు దూదిగం బసవయ్య నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య, పసల జార్జ్ టెన్షన్, శాఖ కార్యదర్శి చిత్తారి కిషోర్, కుడెళ్ళి నాగేశ్వరావు, తాళ్లూరి వెంకట నారాయణ, గౌరాజు రాములు గ్రామ శాఖ సానుభూతిపరులు తదితరులు హాజరై ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# విద్యార్థుల నైపుణ్యానికి, ఉపాధ్యాయుల కృషి తోడైతే అద్భుత విజయాలు..

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, -స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ లో జిల్లాలో ఎంపికైన పాఠశాల సిబ్బందికి సర్టిఫికేట్ అందించి, ప్రశంసించిన జిల్లా కలెక్టర్**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల నైపుణ్యాలు కలిపి ప్రభుత్వ విద్య ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరేందుకు కృషి కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ప్రభుత్వ పాఠశాలల మధ్య పోటీగా నిర్వహించిన పాఠశాల పరిశుభ్రత, నీటి నిర్వహణ, పర్యావరణ సంరక్షణ, విద్యార్థుల్లో స్థిరమైన జీవనశైలి అలవాటు పెంపు పట్ల అద్భుతమైన ప్రతిభ కనబర్చిన ఖమ్మం అర్బన్ లోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల, అయ్యగారి పేట (బాలికలు), మల్లారం, చెన్నూరు, వేపకుంట్ల, చిన్న కోరుకొండి, జల్లేపల్లి, కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ప్రశంసపత్రాలు అందించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి, ఉపాధ్యాయుల కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు.స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వేలో పాల్గొని అత్యధిక స్కోర్ పొందిన 8 పాఠశాలలు జిల్లా నుండి ఎంపిక కావడం గర్వకారణమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం పెంపు చేయడం, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టడం అభినందనీయమని అన్నారు.పాఠశాల అత్యున్నత ప్రమాణాలను సాధించి, జిల్లా స్థాయిలో అగ్రస్థానాన్ని దక్కించుకున్న ఆదర్శ పాఠశాలగా ఎదిగి, జిల్లా విద్యా అభివృద్ధి రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, జాతీయ విద్యా విధానంలో పేర్కొన్న పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి చైతన్య జైని, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ బాజోజు ప్రవీణ్ కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ , ఏఎమ్ఓ ప్రభాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగారం సర్పంచ్ బరిలో కాకర్ల రేవతి

**- ఎమ్మెల్యే , దాసరి కుటుంబం, గ్రామ ప్రజలు ఆశీర్వదించండి**
**- ప్రజా సేవే పరమావధిగా ప్రజలకు సేవలు అందిస్తాను.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో,ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చిన గంగారం, గ్రామపంచాయతీ కి చెందిన కాకర్ల రేవతి అధిష్టానం,స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ గంగారం అభివృద్ధి ప్రదాత అయిన మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గంగారం గ్రామ ప్రజల ఆశీస్సులతో బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్ బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అదృష్టం నాకు కల్పించినందుకు, గ్రామ పెద్దలు నాపై నమ్మకంతో నన్ను బలపరిచినందుకు ఎంతో ఆనందంగా ఉందని పెద్దల దీవెనలతో ప్రజల కోసం ప్రజాసేవ చేసేందుకు నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని మీ అందరి ఆశీస్సులు కావాలని అన్నారు. మీ అందరూ ఆశీస్సులు తో నన్ను ఎన్నుకున్నందుకు చాలా గర్వంగా ఉందని గంగారం గ్రామ పంచాయితీ బాధ్యత నాపై పెట్టినందుకు మీ నమ్మకాన్ని కచ్చితంగా అభివృద్ధి దిశగా కొనసాగిస్తానని మీరు చెప్పినట్లుగా మీ అడుగుజాడల్లో నడుచుకుంటూ అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ఎటువంటి సమస్యలేని గంగారం గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. గంగారం గ్రామ ప్రజలంతా ఒక తాటిపై ఉండి నా సేవ ద్వారా గంగారం గ్రామపంచాయతీ రుణం తీర్చుకుంటానని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్య అయినా తీర్చిదిద్దుతానని, పెద్దల సలహాలతో ముందుకు నడుస్తూ అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 03 డిసెంబర్ 2025




ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అంటే తనకు ఎంతో అభిమానం అని ఆ జిల్లా అభివృద్ధికి తాను శక్తివంచలు లేకుండా కృషి చేస్తానని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ పరిధిలోని ఉన్న కాకతీయ యూనివర్సిటీ ఆవరణలో కొత్తగా ఏర్పాటు అయిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

## ఆ "ముగ్గురి"తోటే
# ఖమ్మం అభివృద్ధి సాధ్యం
## దేశానికే తలమానికం ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

- యూనివర్సిటీ పూర్తిస్థాయి నిర్మాణానికి నిధులు ఇస్తా
- విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత
- యూనివర్సిటీ ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)-** ఉమ్మడి ఖమ్మం జిల్లా అంటే తనకు ఎంతో అభిమానం అని ఆ జిల్లా అభివృద్ధికి తాను శక్తివంచలు లేకుండా కృషి చేస్తానని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ పరిధిలోని ఉన్న కాకతీయ యూనివర్సిటీ ఆవరణలో కొత్తగా ఏర్పాటు అయిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికే తలమానికం ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అని పేర్కొన్నారు. యూనివర్సిటీని పూర్తిస్థాయిలో నిర్మించేందుకు కావలసిన నిధులు ఇస్తానని స్పష్టం చేశారు. యూనివర్సిటీ వల్ల అనేక కొత్త కోర్సులు ప్రారంభమవుతాయని తెలిపారు. ముఖ్యంగా భూమిలో ఉన్న కనిజ సంపదతో పాటు ఇతర సంపదపై పరిశోధన చేసే విధంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనిచేస్తుందన్నారు. భూగర్భంలో ఉన్న నిక్షేపాలను కూడా కనుగొనవచ్చు అని వివరించారు. విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.వ్యవసాయం కావాల్సిన ప్రాజెక్టులను కూడా సకాలంలో పూర్తి చేస్తామని సీఎం చెప్పారు. కెసిఆర్ హయాంలో అనేక ప్రాజెక్టులు నీరు గారిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టుల వివరాలను సేకరించి వాటిని పూర్తి చేసేందుకు తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.


### ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్తాం- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్తామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ భూమి పూజ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మిగతా 8లో



# కాంగ్రెస్ లో "కారు" చిచ్చు

- గులాబీ అభ్యర్థికి హస్తం నేతల ప్రచారం!
- ఎవరికి వారే యమునా తీరే.
- ఖంగు తిన్న కాంగ్రెస్ శ్రేణులు
- వర్గపోరుతో కాంగ్రెస్ పార్టీకి అప్రదిష్ట




**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)** –స్థానిక ఎన్నికలలో రాజకీయం రోజుకో రంగు మారుతుంది.సొంత పార్టీ అభ్యర్థి తరపున ప్రచారం చేసి గెలుపుకు బాటలు వేయవలసిన కొందరు నాయకులు ప్రత్యర్థి పార్టీతో అంటకాగుతూ వారి తరపున బాహాటంగానే ప్రచారం చేస్తున్నారు.స్థానిక ఎన్నికల్లో చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఎంపిక కాంగ్రెస్ పార్టీలో కారుచిచ్చు రేపింది.పార్టీ సీనియర్ నాయకత్వం నిర్ణయించిన అభ్యర్థిని కొందరు కొత్త నాయకులు వ్యతిరేకించి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థితో బాహాటంగా ప్రచారంలో పాల్గొన్నారు.ఈ పరిణామం కాంగ్రెస్ శ్రేణులను ఖంగు తినేలా చేసింది.పార్టీ నిర్ణయానికి కట్టుబడకుండా ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు రాజకీయం చేస్తే పార్టీ ప్రతిష్టకు భగం కలుగుతుందని కాంగ్రెస్ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బిఆర్ఎస్ అభ్యర్థికి సపోర్ట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు మాత్రం ఆ అభ్యర్థిని గెలిపించి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేర్చుతామని అంటున్నారు. అయితే గెలిచిన తర్వాత కాంగ్రెస్ కండువా కప్పే బదులు ముందుగానే కాంగ్రెస్ తీర్థం ఇప్పించి పార్టీ తరపున అభ్యర్థిగా నామినేషన్ వేయించి గెలిపించుకోవచ్చు కదా అనే అభిప్రాయాలు ప్రజల్లో మిగతా 8లో

# ఆ "ముగ్గురి"తోటే ఖమ్మం అభివృద్ధి సాధ్యం





(మొదటిపేజీ తరువాయి)

భట్టి విక్రమార్క మాట్లాడుతూ త్వరితగతిన యూనివర్సిటీని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టిన యూనివర్సిటీని ఆయన స్థాయిలోనే ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామని అన్నారు. ఈరోజు భూమి పూజ చేసుకున్న దేశంలోనే అత్యున్నత యూనివర్సిటీని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా బిల్డింగులు, సకల సౌకర్యాలు పూర్తి చేస్తాం అందుబాటులోకి తీసుకు వస్తాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. హెల్త్ సైన్స్ యూనివర్సిటీ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఓ పెద్ద కార్యక్రమం అని అన్నారు. పూర్తిస్థాయి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఈ దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేదని అన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ద్వారా భూమి, భూమిలోపల ఉన్న పొరలు, భూమి లోపల ఉన్న ఖనిజాలు, భూమి చుట్టూ ఉన్న అనేక అంశాల పైన పరిశోధనలు చేయడమే కాకుండా తద్వారా ఈ దేశానికి ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించే అద్భుత కార్యక్రమానికి, అత్యున్నత యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూమి పూజ చేసి పనులు మొదలుపెట్టామని తెలిపారు. యూనివర్సిటీ దేశానికి తలమానికం, అత్యున్నత యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ఈ దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

### యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం సంతోషంగా ఉంది-మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగా ఏర్పాటైన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తన హయాంలో యూనివర్సిటీ అభివృద్ధి జరగడం మరింత ఆనందంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. భద్రాద్రి జిల్లాకు ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటు నిధులు కూడా ఇస్తారని చెప్పడం గొప్ప విషయం అన్నారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అన్ని వర్గాల విద్యార్థులకు ఎంతో వరమని పేర్కొన్నారు. యూనివర్సిటీ ద్వారా విద్యార్థులు శాస్త్రవేత్తలుగా కూడా తయారు కావచ్చు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. భద్రాద్రి జిల్లాకు ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### -రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్

రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని, ప్రజలు పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి తమ ఆశీర్వాదాలు అందించాలని అన్నారు.

### -కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు

మాట్లాడుతూ కొత్తగూడెం నియోజక వర్గంపై ప్రత్యేకమైన ప్రేమతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న, ఎర్త్ యూనివర్సిటీని ఈ ప్రాంతానికి ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, 800 మెగా వాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఇటీవల క్యాబినెట్ ఆమోదం లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకటి శ్రీహరి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో "కారు"చిచ్చు





(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తమవుతున్నాయి.చర్ల మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సోయం కృష్ణవేణి తమ పార్టీ నాయకులతో వ్యాపారస్తులను కలిశారు. వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, పోలిన లంక రాజు కూడా ఉండడం కాంగ్రెస్ శ్రేణులను విస్మయపరిచింది. తమ పార్టీ అభ్యర్థి గెలుపు కోసమై కృషి చేయవలసిన నాయకులు ప్రత్యర్థి పార్టీ అభ్యర్థితో కలసి వ్యాపార ప్రముఖులను కలవడం మిగతా కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడలేదు. దీంతో వారు కూడా తాము బలపరిచిన అభ్యర్థి పూజారి సామ్రాజ్యం తో కలిసి అంబేద్కర్ సెంటర్ నుండి గణేష్ నగర్ రోడ్ వరకు ఉన్న వ్యాపారస్తులను కలసి గెలిపించాలని కోరారు.

### అభ్యర్థి ఎంపికపై భేదాభిప్రాయాలు

ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఎంపిక విషయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, ఈ మధ్యకాలంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు మధ్య భేదాభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. గత పంచాయతీ ఎన్నికలలో బాల్ గుర్తుతో సర్పంచ్ పదవికి పోటీ చేసిన మహిళకు కాంగ్రెస్ పార్టీ తరఫునుండి పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కొత్త నాయకులు కోరగా కాదన్న సీనియర్ నాయకులు మూడు రోజులు విషయం నాన్చి నామినేషన్లకు చివరి రోజు పాతచర్ల కు చెందిన పూజారి సామ్రాజ్యంతో నామినేషన్ దాఖలు చేయించారు. ఆమెను బలపరిచిన నాయకులలో కాంగ్రెస్ నాయకుడు చీమలమర్రి మురళీకృష్ణ కూడా ఉండడం గమనార్హం. రెండు రోజులు కూడా గడవక ముందే తాము బలపరిచిన అభ్యర్థిని కాకుండా బిఆర్ఎస్, సీపీఎం కూటమి బలపరిచిన సోయం కృష్ణవేణి గెలుపు కోసమై ఆ పార్టీ నాయకులతో కలిసి తిరగడం అనేది కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల్లో అయోమయం సృష్టించింది. ఇదే విషయమై చీమలమర్రి మురళీకృష్ణను సూర్య విలేకరి అడుగగా స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గుర్తు ఉండదని ఎవరు ఎవరికైనా సపోర్టు చేయవచ్చని తెలిపారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి అగ్ర నాయకుల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటామని చెప్పుకొచ్చారు.

### చిచ్చు ఎలా రగిలింది?

చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పదవికి ఎస్టీ మహిళ రిజర్వేషన్ రావడంతో ఆ పదవి పై ఆశలు పెట్టుకున్న పురుష అభ్యర్థులు కనీసం ఉపసర్పంచ్ గానైనా ఎన్నికవ్వాలని ఎవరి ప్రయత్నాలు వారు మొదలుపెట్టారు. ఈ ప్రయత్నాలలో భాగంగానే తాము సూచించిన సర్పంచ్ అభ్యర్థి గెలిచి తాము ఉప సర్పంచ్ అయితే పెత్తనం మొత్తం తమ చేతిలో ఉంటుందని భావించిన కొందరు వ్యక్తులు చక్రం తిప్పడంతోనే చర్ల మండల కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు తారాస్థాయికి చేరుకుందని ప్రచారం జరుగుతుంది. ఈ ప్రయత్నాలను వ్యతిరేకించిన కొందరు కొత్త కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా భావించవలసిన నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉండడంతో క్రాస్ ఓటింగ్ జరుగుతుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకుంటామని అందుకే సపోర్ట్ ఇస్తున్నామని కాంగ్రెస్ నాయకులు ముందు గానే చెప్పినా బిఆర్ఎస్ నాయకులు మాత్రం తమ అభ్యర్థి గెలిస్తే చాలని గెలిచిన తర్వాత పార్టీలో ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అనే విధంగా యోచిస్తున్నారని తెలుస్తోంది. గతంలో భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు కూడా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీచేసి గెలిచి ససేమిరా పార్టీ మారను అని చెప్పి కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న చందంగానే చర్ల మేజర్ పంచాయతీలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలిస్తే జరుగుతుందని స్థానిక ఓటర్లు అంటున్నారు. ఏదేమైనా చర్ల మండల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న వర్గ పోరు పార్టీ పరువు ప్రతిష్టలను భంగపరిచేదిగా, దిగజార్చేదిగా ఉన్నదని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అంటున్నారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోక్యం చేసుకొని పరిస్థితి చక్కదిద్దాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నాయి.




# విస్తృతంగా వాహనాల తనిఖీలు

**మణుగూరు ఆర్ సి / పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**
స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో వాహనాలను పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇతనిఖీలు నిర్వహించడం జరుగుతుందని.. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున పరిమితికి మించి నగదు, బంగారం, వెండి...వెంట తీసుకువెళ్తున్న క్రమంలో వాటికి సంబంధించి ఆధారాలు కలిగి ఉండాలని,లేని యెడల వాటిని స్వాధీనం చేసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ఎన్నికల శిక్షణా కార్యక్రమానికి తప్పక రావాలి

-ఎంపీడీఓ శ్రీనివాసరావు



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు నిర్వహణలో భాగంగా, మణుగూరు మండల పరిధిలో నియమించబడిన ప్రెసీడింగ్ ఆఫీసర్లకు బుధవారం మణుగూరులోని కిన్నెర కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ శిక్షణను ఒక్క సెషన్‌గా మధ్యాహ్నం ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాలల పనితీరుకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోబడినవని, ఎన్నికల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత, సజావైన వ్యవస్థను నిర్ధారించడానికి ఈ శిక్షణ అత్యంత కీలకమైందన్నారు.మణుగూరు మండలంలోని వివిధ శాఖల్లో విధులు నిర్వహించే, శిక్షణ కోసం నియమించబడిన ఉద్యోగులందరూ పై సూచించిన శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.



# ప్రజాపాలనంటే ఇదేనా..??

- **నిర్బంధాలతో పాలన సాగించలేరు**
- **ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయండి**
- **మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**
అక్రమ అరెస్టులతో పాలన సాగించలేరని, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేసారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో టూ టౌన్ పోలీసులు కాపు సీతాలక్ష్మిని హౌస్ అరెస్ట్ చేశారు. ఆమె స్పందిస్తూ.. ప్రజా పాలన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాల పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి పెట్టకుండా, ప్రశ్నించే వారిని అరెస్టు చేయడంపై దృష్టి పెడుతున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ సీఎం కొత్తగూడెంలో పర్యటిస్తున్నారని చెప్పారు. అరకొరగా ఇందిరమ్మ చీరలు ఇచ్చి ఆ చీరలనే కట్టుకొని సభకు రావాలని చెప్పడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. అదుపులోకి తీసు కున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.





# పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నాం

- **కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి**
- **టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**కొత్తగూడెం,సూర్య( మేజర్ న్యూస్)**
పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కోరారు.పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు గత పదేళ్లలో జరగని అభివృద్ధిని ఇందిరమ్మ ప్రజారాజ్యం ఏర్పడిన రెండేళ్లలో చేసి చూపించామని, రోడ్లు ,డ్రైన్ లు ఎప్పటికప్పుడు అభివృద్ధి చేస్తున్నామన్న ఆయన రాజకీయాలకు అతీతంగా స్థానిక నాయకుల సూచనలతో ప్రతి పంచాయతీలో అభివృద్ధి చేస్తూ వచ్చామన్నారు. గత పాలకుల హయాంలో కాంగ్రెస్ సర్పంచ్ లు ఉన్న చోట చిన్నచూపు చూపుతో నిధులు కేటాయించలేదని కానీ ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ బేషజలాలకు వెళ్లకుండా అన్నీ పంచాయతీలకు



నిధులను కేటాయించామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పదవి చేపట్టిన తరువాత రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నారని అందులో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్రావు, కృషితో చేస్తున్న పనులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పోటీలో ఉన్న అభ్యర్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించండి

- **మంత్రి తుమ్మలకు వినతి పత్రం అందజేసిన లగడపాటి**

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**
పాల్వంచ దమ్మపేట క్రాస్ రోడ్ నుండి, సూర్యాపేట దేవరపల్లి హైవేను కలిపే విధంగా, ఒక జాతీయ రహదారి అవసరమని, తద్వారా తద్వారా ములకలపల్లి దమ్మపేట, గిరిజన ప్రాంతాలకు, మంచి కనెక్టివిటీ ఉంటుందని, అలాగే వెస్ట్ బెంగాల్, ఒడిస్సా, ఉత్తరాంధ్ర ప్రజలకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని, శ్రీనగర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ తాళ్లూరి వెంకటేశ్వరరావు నివాసానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పైడి వెంకటేశ్వరరావు, బిక్కసాని నాగేశ్వరావు, మాజీ వార్డు సభ్యులు వట్టికొండ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ గెలుపే అభివృద్ధికి మలుపు : దండాబత్తుల నరేష్

- **ప్రతి గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అభివృద్ధికి కృషి చేద్దాం**
- **కార్యకర్తల బలం మే ప్రజలకు మనోబలం**

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో గెలవడానికి ప్రతి కార్యకర్త గల్లీ గల్లీ తిరిగి ప్రజలను కలవటం, ప్రజలతో మమేకమవడం, పార్టీ గెలుపు కోసం ఐక్యంగా పనిచేయడం అవసరం. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవలసి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లాలి. పార్టీ అభ్యర్థిని గెలిపించినప్పుడు అది ప్రతి కార్యకర్తకు, ప్రతి గ్రామంవారికి గెలుపుగా భావించాలి. కాంగ్రెస్ పార్టీ అధినేతలు, నాయకులు కూడా కార్యకర్తలను చురుకుగా శ్రమించేలా మార్గనిర్వహణ చేస్తున్నారు.ఇలా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ కార్యక్రమాలు, ప్రచారాలు సామూహికంగా, సక్రమంగా జరుగుతున్నాయి. ప్రచారంలో ప్రతి కార్యకర్త తమ పూర్తి శక్తి వినియోగించి ప్రజల విశ్వాసం గెలవాలని పిలుపునిచ్చిన విషయం స్పష్టం. అభ్యర్థి గెలుపు ద్వారా ప్రత్యేకంగా గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు వీలు కలుగుతుందని భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో, జూపల్లి రమేష్ నిజమైన కానుకగా, కాంగ్రెస్ అభ్యర్థుల



విజయం పట్ల ఈ చర్యలను తీసుకోవాలని, నాయకత్వం నుంచి కార్యకర్తల వరకు కృషి చేయాలని ఉత్సాహపూరితం గా ప్రచారం చేయవచ్చును

# ముందస్తు అరెస్టులను ఖండించండి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**

ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపద్యంలో సీఐటీయు నాయకులను ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, జిల్లా కమిటీ సభ్యులు పాయం సారమ్మ అన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో మంగళవారం గుండాల పోలీసులు సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సుశీల, మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ జిల్లా నాయకురాలు ఎండీ నజ్మా, జబ్బ ఆదిలక్ష్మి లతో పాటు ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల నాయకురాళ్లు విజయలక్ష్మీ, వినోద, ఈశ్వరి, భద్రమ్మా, సమ్మక్కలను ముందస్తు అరెస్టు చేయడాన్ని వారు ఖండించారు. అరెస్టు చేయడమే కాకుండా బైండోవర్ కేసు నమోదు చేసి తాసిల్దార్ ముందు హాజరు పరచడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా సిఐటీయు నాయకులను అరెస్టు చేయడాన్ని సీఐటీయు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు.ముఖ్యమంత్రి వస్తుంటే తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయమని విజ్ఞప్తులు కూడా ఇవ్వ డానికి వీలు లేకుండా ప్రభుత్వం నిర్బంధం విధించడం సరికాదని, ఈ అక్రమ అరెస్టులను ప్రజాతంత్ర వాదులు ఖండించాలని వారు కోరారు.





## మల్లాయిగూడెం టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా
# నారం ముత్తమ్మ నామినేషన్

**అశ్వరావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ ఎన్ని కల వేడి ముమ్మరమైంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున నారం ముత్తమ్మ సర్పంచ్ పదవికి మంగళ వారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించిన సందర్భంగా పార్టీ నాయ కులు, కార్యకర్తలు, స్థానిక మహి ళలు, యువత భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ముత్తమ్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, తాగునీరు, రహదారులు, శానిటేషన్, మహిళల సాధికారత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టితో పని చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి సేవ చేయడానికి ఈ అవకాశం దక్కితే సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతి వాడా–వీధి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని నారం ముత్తమ్మ తరఫున బీఆర్ఎస్ నాయకత్వం నమ్మకం వ్యక్తం చేసింది. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ జెండా మరోసారి మల్లాయిగూడెం పంచాయతీలో ఎగరాలని కార్యకర్తలు సంకల్పబద్ధంగా ప్రచారం ప్రారంభించారు.

## పాతనారంవారిగూడెం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా మనుగొండ అనసూర్య



**అశ్వారావుపేట అర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పాతనారం వారి గూడెం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగామనుగొండ అనసూర్య తమ నామినేషన్ పత్రాలను సోమవారం సమర్పించారు. ప్రత్యేకతగా ఆమె ఇందిరమ్మ చీరలో నామినేషన్ వేయడం గ్రామంలో ఆకర్షణగా మారింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘ ప్రతినిధులు, గ్రామ ప్రజలతో కలిసి అనసూర్య ర్యాలీలో పాల్గొని కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి, మహిళల సాధికారత కోసం పనిచేస్తాన" అని ఆమె తెలిపారు.గ్రామంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. పాతనారం వారి గూడెంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ అభిమానాన్ని వ్యక్తం చేశారు.నామినేషన్ కార్యక్రమంలో పార్టీ పెద్దలు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు వేముల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు నాగబాబు, పేరం నాగబాబు, సెక్రటరీ మనుగొండ వెంకటేశ్వర రావు, గ్రామ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు జూపల్లి, యువ సైన్యం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## దమ్మపేట పంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా
## నామినేషన్ దాఖలు చేసిన దారా రోహిణి యుగంధర్

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 14వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సమరంలో స్థానిక గ్రామ పంచాయతీ బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థిగా బీ ఆర్ యస్ జిల్లా నాయకులు, ఆర్యవైశ్య జిల్లా బాధ్యులు దారా యుగంధర్ సతీమణి దారా రోహిణి సోమవారం స్థానిక గ్రామపంచా యతీ కార్యాలయం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి అక్షిత కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నామినేషన్ అనంతరం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా తన గెలుపు నల్లేరు మీద నావే నని దీమా వ్యక్తం చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు,బీ ఆర్ యస్ మండల నాయకులు పాకనాటి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## దమ్మపేట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ
# సర్పంచ్ అభ్యర్థిగా పగడాల రమాదేవి రాంబాబు

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )**

ఈ నెల 14వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో దమ్మపేట మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పగడాల రాంబాబు సతీమణి పగడాల రమాదేవి మొదటి విడత ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి అక్షిత కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నామినేషన్ అనంతరం గ్రామ పంచాయతీ ఎన్నికలలో తన గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఇనామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న శెట్టి చిట్టిబాబు, మండల సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తుమ్మల అభిమాని చెలికానిని పరామర్శించిన మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామ వాసి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అభిమాని, మంత్రి ముఖ్య అనుచరుడు చలికాని రంగారావు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనను మాజీ జెడ్పిటిసి, ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వర రావు చలికాని నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కోలుకుంటారని ఆయనకు భరోసా కలిగించారు. ఈ సందర్భంగా చలికాని రంగారావు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఉన్న అనుబంధాన్ని అయిన గుర్తు చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయం మొదలు నాటినుండి ఆయన వెంటే ఉంటూ నాటి నుండి నేటి వరకు తుమ్మల అభిమానిగా కొనసాగుతూ ఎందరో రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచిన చెలికాని రంగారావు నేటి రాజకీయాలలో పాల్గొనలేక పోవడం శోచనీయమన్నారు. పట్వారి గూడెం గ్రామపంచాయతీలో మంత్రి తుమ్మల ముద్రను చెరగనీయకుండా కృషి చేసిన మహా నాయకుడు చెలికాని రంగారావు అని ఆయన త్వరలోనే అనారోగ్యం నుండి కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు ఉన్నారు.



# రాచురుపల్లి గ్రామపంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా కునుసోతు ధనలక్ష్మి నామినేషన్..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని రాచురుపల్లి గ్రామపంచాయతీ బీ ఆర్ఎస్ అభ్యర్థిగా ఆ పార్టీ సీనియర్ నాయకులు కొనుసోతు చిట్టిబాబు సతీమణి కునుసోతు ధనలక్ష్మి స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)** విద్యుదాఘాతం తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని నాగుపల్లిలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కెనాల్ వద్ద సోమవారం జరిగింది . ఈ సంఘటనకు సంబంధించి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రం , షహదల్ జిల్లా ,జహసింగ్ నగర్ కుసరి యాటోల గ్రామానికి చెందిన డ్రిల్లింగ్ ఆపరేటర్ రామ్ సింగ్ గోండ్ ( 25) నాగుపల్లి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కెనాల్ వద్ద డ్రిల్లింగ్ మిషన్ తో రాయిపై డ్రిల్లింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ మిషన్ పైనవున్న 11 కేవీ వైర్ ను తాకడంతో ఈ ప్రమాదం జరిగింది .ఈ ప్రమాదంలో రామ్ సింగ్ గోండ్ సంఘటనా స్థలంలో మృతి చెందాడు . సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కెనాల్ సూపర్ వైజర్ కృష్ణంరాజు ఫిర్యాదు మేరకు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

# అవకాశం ఇవ్వండి.. జంగాల కాలనీని అభివృద్ధి చేసి చూపిస్తా

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )** సర్పంచ్ గా ఒక అవకాశం ఇస్తే భద్రాచలం పట్టణంలోని జంగాల కాలనీ రూపురేఖలు మార్చి మోడల్ కాలనీగా మార్చే విధంగా కృషి చేస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. అనేక సంవత్సరాలుగా చిన్న చిన్న గుడిసెలలో నివసిస్తున్న జంగాల ప్రజల పట్ల నాయకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఆ కాలనీ అభివృద్ధి సాధ్యం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో వచ్చి అనేక హామీలు ఇచ్చిన గత పాలకులు గెలిసిన తర్వాత ఒక్కరు కూడా వారిని పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. వారికి ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందక చిన్నచిన్న



డేరాలు వేసుకొని మగ్గిపోతున్నారని అటువంటి వారిని ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప వారికి ఎటువంటి మేలు చేయకపోవడం సరైనది కాదన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించినట్లయితే ఆ కాలనీ ప్రజలకు పక్కా ఇండ్లు, డ్రైనేజీలు, రోడ్లు ఇతర సదుపాయాల ఏర్పాటుచేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు, అద్భుతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.





# మల్కారం గ్రామపంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మెచ్చు లలిత నామినేషన్

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)** మండల పరిధిలోని మల్కారం గ్రామపంచాయతీ బీ ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామపంచాయతీలోని తాళ్లమడు గ్రామానికి చెందిన మెచ్చు లలిత స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సంబంధిత రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మల్కారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా తన గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. భారీ ర్యాలీతో నిర్వహించిన నామినేషన్ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ కునుసోతు రూప్ సింగ్, నియోజకవర్గ నాయకురాలు, ములకలపల్లి మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి, బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్తి అశోక్‌ను సన్మానించిన దుద్దుకూరి సుమంత్

- **అథ్లెటిక్ లో ప్రతిభ కనబరిచిన అశోక్ కు ఆర్థిక సాయం**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** అథ్లెటిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ అందుకున్న కల్తి అశోక్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరి సుమంత్ సన్మానించారు. మండలంలోని గుండెపుడి గ్రామ పంచాయతీ వీరభద్రపురం గ్రామ యువకుడు కల్తి అశోక్ అథ్లెటిక్స్ లో 8సార్లు నేషనల్స్ లో ఆడి తన ప్రతిభ ద్వారా మెడల్స్ సాధించిన అశోక్ కు అభినందనలు తెలిపారు.అశోక్ తొ మాట్లాడిన అనంతరం శిక్షణ కొరకు కొంత నగదును అందజేశారు. అథ్లెటిక్స్ లో గిరిజన యువకుడు అశోక్ కనబరచిన ప్రతిభను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహకారం అందె విధంగా కృషి చేస్తానని సుమంత్ తెలిపారు. అశోక్ భవిష్యత్తులో ఉత్తమ ప్రదర్శన కనబరిచి మరిన్ని మెడల్స్ అందుకోవాలని దుద్దుకూరి సుమంత్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాళ్లూరి వెంకటేశ్వరావు, జవ్వాది వీరయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్, భూక్యా నర్సింహారావు, హలవత్ భద్రు, బాధవత్ మురళి తదితరులు పాల్గొన్నారు.


# 19వ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ జంబోరిలో సెయింట్ పాల్స్ ప్రాతినిధ్యం



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)** నవంబర్ 23 నుండి 30 వరకు ఉత్తరప్రదేశ్ లోని లక్నో నగరం లో వికసిత్ యువ భారత్ అనే ప్రధాన అంశంపై భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 19వ జాతీయ జంబోరి నిర్వహించగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెయింట్ పాల్స్ పాఠశాల నుండి ఏడుగురు విద్యార్థులు, ఒక గైడ్ టీచర్ తో సహా దేశవ్యాప్తంగా పాల్గొన్న 6000 మంది విద్యార్థులతో ప్రాతినిధ్యం వహించారు.ఈ కార్యక్రమంలో దేశ రాష్ట్రపతి యూపీ ముఖ్యమంత్రి వంటి ముఖ్యులు,భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మొదలగు వారు పాల్గొని స్కౌట్స్ అండ్ గైడ్స్ అనే విధానం విద్యార్థులకు ఆత్మస్థైర్యం క్రమశిక్షణ శారీరక అభివృద్ధి లక్ష్యసాధన మొదలగు అంశాల్లో విజయం సాధించి భావి భారతవనికి తమ కర్తవ్యం నిర్వహించేలా తీర్చిదిద్దుతుందని మాట్లాడారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వ్యక్తిగత క్రమశిక్షణ, దేశం పట్ల బాధ్యతను తెలుసుకొని సదావకాశాన్ని కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులను ఆశీర్వదించారు.కార్యక్రమం ముగింపు అనంతరం పాఠశాలకు తిరిగి విచ్చేసిన ఏడుగురు విద్యార్థులు నాగ సుధీర్ ,జస్వంత్ సిద్ధార్థ –9వ తరగతి , నవదీప్ , వర్షిత్ కుమార్ – 8వ తరగతి ,జ్ఞాపిక ప్రియా, షణ్ముఖప్రియ, హన్విత– 6వ తరగతి, 15 సాహసోపేతమైన పోటీల్లో ప్రదర్శించి ప్రతిభ కనబరిచినందుకు బహుమతులు సర్టిఫికెట్స్, మెమొంటోలు అందుకొని పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావటం అభినందనీయమని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ కే అబ్రహం డాక్టర్ కే, రాధా మంజరి అభినందించారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు : ఎస్ఐ యయాతి రాజు

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ యయాతి రాజు హెచ్చరిం చారు. ఎన్నికల కోడ్ అమలులోఉ న్నందున సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై రెచ్చ గొట్టే వ్యాఖ్యలు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టప రంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏదైనా ఇతరులకు హాని కలిగించే పోస్టులు షేర్ చేసిన నేరంగా పరిగణించి గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యులనుగా చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. కనుక సోషల్ మీడియా లో ప్రచారం చేసే వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. ప్రస్తుతానికి సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అదే విధంగా గ్రామాల్లో గొలుసు కట్టు దుకాణాలు నిర్వహించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు వివరించారు.





## నారవారిగూడెం కాలనీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా ఇస్లావత్ రమాదేవి నామినేషన్

**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని నారంవారి గూడెం కాలనీ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా ఇస్లావత్ రమాదేవి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. మండల కార్యాలయంలో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహపూర్వకంగా జరిగింది. గ్రామస్తులు, అనుచరులు పెద్ద ఎత్తున హాజరై ఆమెకు తమ మద్దతు తెలిపారు. రమాదేవి మాట్లాడుతూ మహిళల స్వయం సహాయక సంఘాల బలోపేతం, గ్రామ పరిశుభ్రతా కార్యక్రమాలు, నీటి సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో చురుకైన పాత్ర పోషించటానికి కృషిచేస్తామని తెలిపారు. గ్రామ ప్రజల్లో మంచి ఆదరణ అందించాలని కోరారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలనే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. "గ్రామంలో ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని సామూహిక నిర్ణయాలతో అభివృద్ధి దిశగా కృషి చేస్తాను" అని ఆమె పేర్కొన్నారు. ప్రధాన రాజకీయ పార్టీల నుండి అభ్యర్థులు బరిలో నిలుస్తుండగా, రమాదేవి స్వతంత్ర అభ్యర్థిగా రంగప్రవేశం చేయడంతో గ్రామ రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా పోటీ మరింత ఆసక్తికరంగా మారింది.

## సింగరేణి ఆధ్వర్యంలో దివ్యాంగులకు క్రీడాపోటీలు

**మణుగూరు రూరల్,సూర్య (మేజర్ న్యూస్)**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు (దివ్యాంగులకు) క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా జి ఎం దుర్గం రాంచందర్ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసర పిల్లలలో ఆత్మ స్థైర్యాన్ని నింపి వారిని ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానసిక వికలాంగులకు మరియు శారీరక వికలాంగులకు వారికి అనువైన పద్ధతిలో రన్నింగ్ రేస్, బాల్ తో, లాంగ్ జంప్ వంటి సులువైన ఆటలను ఆడించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. మణుగూరు ప్రాంత దివ్యాంగుల పాఠశాలల విద్యార్థులు, ఇతర దివ్యాంగులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని కోరారు.

## రూ 50 వేలకు మించి నగదు తీసుకుపోవద్దు...

**మణుగూరు ఆర్ సి/ పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**



స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు యాభై వేల రూపాయలు మించి నగదుతో ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో సరైన పత్రాలు వెంట తీసుకువెళ్లకుంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని తహశీల్దార్ గోపాల కృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన పినపాక తహశీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడారు. కోడ్ అమలులో ఉన్న విషయం చాలా మందికి తెలియక సాధారణ పరిస్థితుల మాదిరిగా నగదుతో ప్రయాణం చేస్తే అధికారులు పట్టుకుని సీజ్ చేసే అవకాశాలు ఉన్నాయన్నారు.సరైన ఆధారాలు ఉంటేనే 50 వేలకు మించి నగదును తీసుకువెళ్లాలని సూచించారు. తనిఖీ కేంద్రాల వద్ద సరైన ఆధారాలు చూపించకపోతే ఆ నగదును సీజ్ చేస్తామని తెలిపారు.







# పులుల గణన పై అవగాహన

-సర్వే పకడ్బందీగా నిర్వహించాలి
-ఎఫ్ డి ఓ మక్సూద్

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**

జాతీయ పులుల గణనను ప్రత్యక్ష, పరోక్ష పద్ధతిలో పకడ్బందీగా గుర్తించాలని మణుగూరు ఎఫ్ డి ఓ మక్సూద్ సూచించారు. మంగళవారం ఏడూళ్ల బయ్యారం అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె. తేజస్వినితో కలిసి సిబ్బందికి అవగాహన కల్పించారు . పులులు, శాఖాహార, మాంసాహార జంతువులను తమ వద్ద గల ప్రత్యేక మొబైల్ యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకొని తద్వారా మ్యాప్ ఏర్పాటు చేసుకుని అవగాహన కల్పించారు. పులుల గణనలో పులి చారలను గుర్తించడం, పాదముద్రలు, మలం, గోళ్లు వంటి ఆధారాలు సేకరించడం, కెమెరా ట్రాప్‌లు ఉపయోగించడం, అటవీ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రత్యక్షంగా లెక్కించడం వంటి పద్ధతులు ఉపయోగిస్తామన్నారు. మనిషి వేలి ముద్రల వలె పులుల చారలు ప్రత్యేకంగా ఉండటంతో, ప్రతి పులిని వేరుగా గుర్తించవచ్చన్నారు.పులి పంజా గుర్తులు కూర్చున్నపుడు ఒకవిధంగా, నిలుచున్నపుడు మరోవిధంగా, పరిగెత్తే సమయంలో మరొకలా ఉంటాయని తెలిపారు. గతంలో ఏడూళ్ల బయ్యారం రేంజ్ పరిధిలో పులి తిరిగిన జిపిఎస్ మ్యాపు ఉందన్నారు.పులుల గణనలో సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు, జంతు ప్రేమికులు, యువకులు కూడా పాల్గొనవచ్చన్నారు. నాలుగు సంవత్సరాలకు ఒకసారి జాతీయ పులుల సంరక్షణ అథారిటీ ద్వారా దేశవ్యాప్తంగా పులుల గణన జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం డిసెంబర్ 17 నుండి 20 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.2018 గణన ప్రకారం మన దేశంలోని పులుల సంఖ్య 2,461 అని తెలిపారు.కార్యక్రమంలో డిఆర్ఓ లు అరుణ,వెంకటేశ్వరరావు, ఎఫ్ఎస్ఓ లు సూరయ్య, గోవింద్,ఎఫ్ బి ఓ లు శశిరేఖ, కృష్ణలీల, ఆదిత్య, శ్యామ్, పిచ్చయ్య, అశోక్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన మాజీ సర్పంచ్ మంగమ్మ కాంగ్రెస్‌లో చేరిక

- మంగమ్మకు అన్ని విధాల సహకరిస్తాం : ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**



ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంది. ఈ మేరకు స్థానిక సుభాష్ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్లో చేరుతున్నట్లు ప్రకటించారు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సుభాష్ నగర్ గ్రామపంచాయతీ లో గెలిచిన మంగమ్మ ఐదేళ్లపాటు ప్రజలకు సేవలు అందించారు. అయితే మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా ఆమె పంచాయతీని మరింత అభివృద్ధి చేసేందుకు నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన మంగమ్మకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భానోతు రాంబాబు, మాది మున్సిపల్ చైర్మన్ అనసూయ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్,నాయకులు చిట్టిబాబు, నరసింహారావు, ధనుంజయ్, ఆముదాల ప్రసాద్, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.





# ముగిసిన నామినేషన్ల "పర్వం"


- చివరి రోజు భారీ సంఖ్యలో నామినేషన్లు
- నామినేషన్ సెంటర్లను పరిశీలించిన ఎన్నికల అధికారి

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

రెండో విడత నామినేషన్ల భాగంగా మండలంలోని 18 సర్పంచ్ స్థానాలకు, 168 వార్డ్ మెంబర్లకు నామినేషన్ల ప్రక్రియ నవంబర్ 30 తేదీ నుండి మొదలై ఈనెల 2 న ముగిసినది.మొదటి రోజు నామినేషన్ల ప్రక్రి య మందకోడిగా సాగిన, రెండవ రోజు నామినేషన్లు పుంజుకొని చివరి రోజు భారీ స్థాయిలో నామినేషన్లు దాఖలు అయినాయి. ప్రధాన సెంటర్లు అయినటువంటి రుద్రంపూర్, పెనగడప, త్రీ ఇంక్లైన్, విద్యానగర్ కాలనీ , బాబు క్యాంప్ నామినేషన్లు రెండవ రోజు వరకు దాఖలైన వివరాలు ఇలా ఉన్నాయి, మొత్తం 32 సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు దాఖలు కాగా, 100 వార్డు మెంబర్లక నామినేషన్లు దాఖలైనవి. చివరి రోజు భారీ స్థాయిలో నామినేషన్లు దాఖలు కాగా సమయం అయిపోయిన కానీ టోకెన్ సిస్టం ద్వారా ఆయా సెంటర్లలో నామినేషన్ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది, ప్రతి సెంటర్ లోనూ హెల్ప్ లైన్ సిస్టం ద్వారా నామినేషన్లు వేసే వారికి ఏదైనా సమస్య ఉంటే వారికి తెలియచేయటం జరిగింది.ఎటువంటి అసౌకర్యానికి లోన కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు, పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. నామినేషన్ సెంటర్లను ఎన్నికల అధికారి పరిశీలించారు.

# ఏందిది సత్తేన్న!

-సత్తేన్నకు సవాల్ గా మారనున్న స్థానిక పోరు
-అధికార పార్టీ స్వపక్షంలోనే విపక్షం
-విపక్షాలతో చేతులు కలుపుతున్న వేగులు
-సంధీ చేసేనా?.. సీట్లు గెలిచేనా?
-రసవత్తరంగా మారనున్న తల్లాడ మండల స్థానిక పోరు



**తల్లాడ సూర్య మెజర్ న్యూస్:-**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన నూతి సత్యనారాయణకు,స్థానిక పోరులో పార్టీలోని వేగులు తలనొప్పిగా మారనున్నారా అంటే అది వాస్తవమేనని తల్లాడ మండల రాజకీయాలను చూస్తే అర్ధమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.తల్లాడ మండలంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య అసమ్మతి నివురు గప్పిన నిప్పులా ఉందనీ,అది కాస్త పంచాయతీ ఎన్నికల్లో క్షేత్రస్థాయికి కూడా పాకిందనీ, వాటిని పరిష్కరించకపోతే త్వరలో జరగబోయే స్థానిక పోరులో పార్టీకి తీవ్రంగా నష్టం వాటిలో ప్రమాదం ఉందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. పార్టీకి మండలంలో గట్టిపట్టు ఉన్నప్పటికీ తల్లాడ మండలంలో పార్టీ నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతో గెలిచే అవకాశం ఉన్న కూడా మెజార్టీ పంచాయతీలను చేజేతులా కోల్పోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మండలంలో దాదాపు బసవాపురం గ్రామ పంచాయతీ మాత్రమే ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.మిగతా గ్రామపంచాయతీలలో మాత్రం రసవత్తర పోరుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి.విచిత్రం ఏమిటంటే మండలంలో మెజార్టీ స్థానాల్లో అధికార పార్టీలో కొనసాగుతున్న అభ్యర్థులే ఒకరికొకరు తలపడటం. ప్రతి గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలి అంటున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాటలను సైతం పక్కనపెట్టి ఇందుకు పూర్తి విరుద్ధంగా మరికొన్ని గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సైతం ఓడించటానికి,పార్టీలోనే మరొక వర్గానికి చెందిన నాయకులు ప్రతిపక్ష,విపక్ష పార్టీలు బలపరిచిన అభ్యర్థులకు సపోర్ట్ చేస్తూ,పార్టీ అధినాయకత్వాన్ని సైతం మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం తల్లాడ తో పాటు,మల్సూర్ తండా,లక్ష్మీపురం,కొత్త వెంకటగిరి,రామానుజవరం పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే సర్పంచ్ బరిలో ఒకరికొకరు ఢీ కొట్టుకుంటున్నారు అంటూ ప్రచారం చక్కెరలు కొడుతుండగా, గొల్లగూడెం, అన్నారుగూడెం, మల్లారం,కేశవాపురం,కుర్నవల్లి, ముద్దునూరు,కలకూడిమ,గోపాలపేట గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సైతం ఓడించటానికి ప్రతిపక్ష,విపక్ష పార్టీలతో చేతులు కలిపి వారి బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి రహస్య ఒప్పందాలను సైతం చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి .అంబేద్కర్ నగర్,పినపాక,రంగం బంజర, అంజనాపురం పంచాయతీలలో మాత్రం అధికారి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు,ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో ఎవరికి వారే తలపడే అవకాశాలు ఉన్నాయి తప్ప,మెజార్టీ స్థానాల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడించడానికి,ఆ పార్టీలోని మరొక వర్గం ప్రత్యర్థి పార్టీ నాయకులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుంటున్నారని,దీంతో అధికార పార్టీ గెలిచే అవకాశం ఉన్న స్థానాలను సైతం కోల్పోవాల్సి వస్తుందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పార్టీ అధినాయకత్వం వెంటనే స్పందించి స్వపక్షంలో ఉన్న విపక్ష నాయకులతో సంధి జరిపి,సమన్వయపరిచి, మండలంలో అధిక గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి ప్రయత్నం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ ను అభిమానులు కోరుతున్నారు.

## వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ , ఎస్ ఐ ఆర్ ప్రకియలో ముస్లింలు అందరూ భాగస్వాములు కండి : వక్తల పిలుపు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ తో పాటు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ముస్లింలు అందరూ భాగస్వాములు కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు . మంగళవారం టిఎన్జిఎస్ మీటింగ్ హాలులో జమియత్ ఉలేమా ఏ హింద్ ( జే యు హెచ్ ) సంస్థ ఆధ్వర్యంలో వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ , ఎస్ ఐ ఆర్ పై అవగాహన సదస్సును నిర్వహించారు . దీనికి సంస్థ ఖమ్మం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా మహమ్మద్ సయిూద్ అహమద్ ఖాస్మి పర్య వేక్షణలో రాష్ట్ర అధ్యక్షులు మౌలానా సయ్యద్ షా ఎసానొద్దీన్ ఖాస్మి అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు . తొలుత జేయు హెచ్ పతాకాన్ని ఆవిష్కరించారు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మౌలానా సయ్యద్ షా ఎసానోద్దీన్ మాట్లాడుతూ మన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు తప్పనిసరిగా ముస్లింలందరూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు . ఈ దేశంలో పుట్టి భారతీయులుగా జీవిస్తూ , ఇక్కడే మనం జీవితాన్ని ముగిస్తున్నామని కాబట్టి మరో ప్రక్రియ ఎస్ ఐ ఆర్ లో కూడా బాధ్యతగా భాగస్వాములు కావాలన్నారు . చట్టాలను గౌరవించే పౌరులుగా మనం మన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ , సోషల్ మీడియాలలో వస్తున్న వాటికి ప్రభావితం కాకుండా జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు . జే యు హెచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాఫిజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాబిర్ మాట్లాడుతూ వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ లో ఉమ్మిద్ ఉన్నప్పటికీ ఈ ఉమ్మిద్ పై ఉమ్మిది లేకున్నప్పటికీ వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ కార్యక్రమంలో మనం పాల్గొన్నాలన్నారు . మన నిర్లక్ష్యం , మన నిలిప్తత కారణంగానే ఇంత ఆలస్యంగా ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి , అవగాహనపర్చాల్సి వచ్చిందన్నారు . సమయం తక్కువ గా ఉందని , సుప్రీంకోర్టు దీనిని పొడుగిస్తుందో లేదో తెలియదని , త్వరితగతంగా వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ లో మసీదులు , దర్గాల ఇతర ఆస్తులకు సంబంధించిన పత్రాలను తీసుకొని , నమోదు చేయాలన్నారు . ఎవరికైనా పత్రాలు లేకున్నా , ఉన్న ఈ పోర్టల్ పై అవగాహన లేకుంటే సమీప జేయు హెచ్ నాయకులను సంప్రదించాలన్నారు . ఖమ్మం జిల్లాకు సంబంధించి జేయు హెచ్ సభ్యుల సంఖ్యాపరంగా మంచి ప్రగతిలో ఉందని , ఈ నేపధ్యంలో ఇక్కడ సదస్సు నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు . ఇకనుండి గ్రామ గ్రామాలలో జే యు హెచ్ సమస్త సేవలను , సభ్యులను విస్తరింప చేయాలని పిలుపునిచ్చారు . ఇదే సమయంలో దేశ భవిష్యత్తుకు యువత మార్గదర్శకులని ఆ యువత చెడు మార్గాన వెళ్లకుండా మనం జేయుహెచ్ ఆధ్వర్యంలో వారిని సన్మార్గం చూపించాలన్నారు . జే యు హెచ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ ఎలాంటి నల్ల చట్టాలు వచ్చిన ఈ దేశ పౌరులుగా చట్టాలను గౌరవిస్తూ ప్రతి ప్రక్రియలో శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా పాల్గొంటామన్నారు . అందరితోపాటు మేము మాతోపాటు అందరూ అనే రీతిలో ఈ దేశ జీవన స్రవంతిలో కలసి మెలసి సాగుతామన్నారు . అనంతరం వందన సమర్పణ చేస్తూ కృతజ్ఞతలు ప్రకటించారు . ఈ కార్యక్రమంలో జే యు హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా ముస్సదిక్ ఖాస్మి , మౌలానా అబ్దుల్ సత్తార్ , నాయకులు మౌలానా హుస్సేన్ , మౌలానా అబ్దుల్ కరీం రషాది , మౌలానా అబ్దుల్ గని , కాంగ్రెస్ యువ నాయకుడు అల్ సాద్ , సయ్యద్ ఫురుకాన్ , మౌలానా హిదాయతులా, మునీర్ , హాఫీజ్ ఉస్మాన్ , ముఫ్తీ ఇమ్రాన్ ఖాన్ ఖస్మి , ముఫ్తీ ఆసిఫ్ అలీ ఖాస్మి , మౌలానా సల్మాన్ ఖాస్మి , మౌలానా ఆరిఫ్ సాబ్ ఖాస్మి పాల్గొన్నారు .

## ఎక్స్ రే మెషిన్ కొనుగోలుకు ఆఫ్ లైన్ టెండర్ల ఆహ్వానం..

### - జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఎక్స్ రే మెషిన్ కొనుగోలుకు జిల్లా కలెక్టర్ ఆఫ్ లైన్ టెండర్లకు ఆమోదం తెలిపారని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అధీకృత విక్రేతలు షార్ట్ టెండర్ ను సీల్డ్ కవర్ లో కలెక్టరేట్, వివి పాలెం, ఖమ్మం నందు గల మొదటి అంతస్తు, ఎఫ్1, రూం నెంబర్ 1 లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 3వ తేదీ నుండి 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు సమర్పించాలని, తక్కువ ధర సూచించిన ఏజెన్సీకి ఈ నెల 10వ తేదీ మ. 2.00 గంటలకు టెండర్ ఫైనల్ చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి అన్నారు. షార్ట్ టెండర్లో పాల్గొనే వారు ఇఎండి యాభై వేల రూపాయలు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, ఖమ్మం పేరున డిడి ద్వారా చెల్లించాలని అన్నారు. ఎక్స్ రే మిషన్ పూర్తి సాంకేతిక స్పెసిఫికేషన్ కొరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, ఖమ్మం కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నాలుగు వార్డు సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేసిన మంద విజయలక్ష్మి





**కూసుమంచి-సూర్య మేజర్ న్యూస్...**

కూసుమంచి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మంగళవారం నాలుగు వార్డు సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మంద విజయలక్ష్మి w/0 నాగులు, అర్వపల్లి శంకరమ్మ నామినేషన్ లో పాల్గొన్న కూసుమంచి గ్రామ పార్టీ నాయకులు, గ్రామస్తులు కార్యకర్తల అభిమాన తదితరులు పాల్గొన్నారు.



# యన్‌యమ్‌డీసీ పాల్వంచ యూనిట్‌ను పునరుద్ధరించండి

**రెవిన్యూ శాఖ మంత్రికి వినతిపత్రం అందచేసిన ఐ. యన్. టీ. యూ. సీ నాయకులు.**

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**

పాల్వంచలో ఖాయిల పడిన పరిశ్రమను పునరుద్ధరించి లోకల్ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఐ. యన్. టీ. యూ. సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలీల్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు బానోత్ బాలు నాయక్ వినతిపత్రం అందచేసారు. మంగళవారం పాల్వంచలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ ఓపెనింగ్ విచ్చేసిన మంత్రికి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లకు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు రవి నాయక్, సత్రం నాయకులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనలో అక్రమ అరెస్టులు దుర్మార్గం

- ప్రజాపాలనంటే ఇదేనా...
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ...




**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

సీఎం సీఎం పర్యటన నేపథ్యంలో అక్రమ అరెస్టులను సిపిఐ ఎంఎల్ మాసలైన్ జిల్లా అధ్యక్షులు కచ్చల రంగారెడ్డి ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాల్వంచలో ఒక అభివృద్ధి పథకం ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ప్రారంభం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మాసలైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం నీ బూర్గంపాడు పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యఅని ఆయన అన్నారు. ఒక మంచి పని చేస్తున్న సందర్భంగా దుర్మార్గంగా అరెస్టులు చేయడం బాగాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకంత భయం ఆయన ప్రశ్నించారు. పార్టీ జిల్లా నాయకురాలు కె.కల్పనని, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ ని జిల్లాలో ఉన్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే విడిచి పెట్టాలని ఆయన డిమాండ్ చేసారు.



# కొల్లి రవి కిరణ్ తండ్రి మృతి

**నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే, ప్రముఖులు**

**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలో టీవీ9 రిపోర్టర్ రవికిరణ్, తండ్రి కొల్లి లాజర్ మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జూపల్లి రమేష్, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మంగళవారం లాజర్ పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. లాజర్ పార్థివదేహాన్ని చివరి దర్శనార్థం కుటుంబ సభ్యులు ఇంటి వద్ద ఉంచగా, సన్నిహితులు, బంధువులు, రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పించారు.

# కాంగ్రెస్‌లో చేరిన నాగారం మాజీ సర్పంచ్ లు బానోతు రాజా,మంగమ్మ

- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించిన మాజీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లు బానోత్ రాజా,బానోతు మంగమ్మ బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంగళవారం నాగారంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపడుతున్నారని అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు వీసంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల మంగయ్య, జలగం హనుమంతయ్య,జలగం బాబురావు,మెంటం రాము, జలగం ఈశ్వరయ్య,సుధాకర్,చౌగాని నాగేశ్వరరావు, బానోతు వినయ్, బానోతు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి బ్రోచర్లు ఆవిష్కరణ



**భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి బ్రోచర్లు భద్రాచలం ప్రముఖ విద్యాసంస్థల అధినేత , డాక్టర్ కాంతారావు చేతుల మీదుగా మంగళవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్రాజ్, తెలంగాణ సోషలిస్టు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు, పూలే అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, సత్యం డాక్టర్ కాంతారావును శాలువతో సన్మానించారు.నేపథ్యంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పావుల్ రాజు మాట్లాడు తు, పూలే అంబేద్కర్ ఆశయాల సాధన కోసం అంబేద్కర్ ఆశయాలే లక్ష్యంగా యువత నడుసుకోవాలని, బహుజనులు రాజ్యాధికారం వైపు పయనించాలని, దేశంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని యువత యావత్తు బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నామినేషన్ లోనే మోసం చేసేవారు నిజాయితీగా ప్రజా సేవ చేస్తారా..?

- నిస్వార్థ ప్రజా సేవకులను అభ్యర్థులుగా నిలబెట్టాం......
- కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ గెలిపించండి..
- భద్రాద్రి అభివృద్ధి కోసమే సిపిఎం, బిఆర్ఎస్, జెడిపి, కూటమిగా ఏర్పడింది...
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండ రవికుమార్...
- బి ఆర్ఎస్ రాష్ట్ర నేత రావులపల్లి రాంప్రసాద్..
- జెడిపి పార్టీ కన్వీనర్ గుండు శరత్..



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

ఎన్నికలలో పోటీ చేసేందుకు సమర్పించే నామినేషన్ ప్రక్రియలోనే తప్పుడు సమాచారం ఇస్తూ మోసపూరితంగా పోటీలో నిలబడే అభ్యర్థులు నిజాయితీగా ప్రజా సేవ చేస్తారా..? నమ్మేందుకు భద్రాచలం పట్టణ ప్రజలు అంత అమాయకులు కాద ని నిజాయితీగా నిలబడే అభ్యర్థులని గెలిపించాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, టిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్, జెడిపి పార్టీ కన్వీనర్ గుండు శరత్ అన్నారు.మంగళవారం పట్టణంలోని అన్నమయ్య హోటల్ వద్ద సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి. అధ్యక్షతన జరిగిన సిపిఎం బిఆర్ఎస్ జెడిపి కూటమి ఉమ్మడి సమావేశంలో బండారు రవికుమార్ రాళ్లపల్లి రాంప్రసాద్ గుండు శరత్ ప్రసంగించారు. భద్రాచలంలో ఎన్నికల కోసం మాతోన్మాద శక్తులతో జత కట్టి రాజకీయ పార్టీలు వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పునర్ ఆలోచన చేయాలని వారు కోరారు.పదవుల కోసం అపవిత్ర పొత్తులు పెట్టుకొని ప్రజలను మోసం చేయాలని చూస్తే ఈ ప్రాంత ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ అధికార పార్టీ రెండేళ్ల కాలంలో ఖనిజ సంపదను దోచుకోవడం తప్ప ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు.ఈనెల 11న జరగనున్న భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలలో నిస్వార్ధంగా ప్రజాసేవ చేసే అభ్యర్థులని బిఆర్ఎస్,సిపిఎం, జెడిపి కూటమి పోటీలో నిలిపిందని ప్రజలు ఆశీర్వదిస్తే భద్రాచలం గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. నామినేషన్ ప్రక్రియలో తప్పుడు సమాచారం తో పోటీ చేయాలని చూసి అర్హత కోల్పోయిన అభ్యర్థులు అసలు విషయాన్ని గుట్టు రట్టు చేసిన బిఆర్ఎస్, సిపిఎం, జెడిపి నాయకుల పై అవాకులు చావాకులు పేలటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో భద్రాచలానికి ఒరిగిందేమీ లేదని, దందాలు చందాలు తప్ప భద్రాచలం ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని వారు స్పష్టం చేశారు. 11న, భద్రాచలం గ్రామపంచాయతీలో కూటమి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తుందని ఐదేళ్లపాటు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని వారు పేర్కొన్నారు... కూటమి బలపరుస్తున్న 20 వార్డులలో అభ్యర్థులను అదేవిధంగా సర్పంచ్ గా మానే రామకృష్ణను గెలిపించి భద్రాద్రి అభివృద్ధికి నాంది పలకాలని కోరారు.

**ప్రజలు ఆశీర్వదిస్తే నిస్వార్థ ప్రజా పాలన అందిస్తా..సర్పంచ్ అభ్యర్థి మానే...**

పదెండ్ల తర్వాత భద్రాచలం గ్రామ పంచాయతీకి జరిగే ఎన్నికలలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఆశీర్వదిస్తే ఐదేళ్లపాటు నిస్వార్థ ప్రజా సేవ చేస్తూ అభివృద్ధి చేస్తానని సిపిఎం బిఆర్ఎస్ జెడిపి పార్టీల కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ ప్రజలను కోరారు.. ప్రజాసేవ కోసమే ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలేసి రాజకీయాల్లోకి వచ్చానని ఈ ప్రార్థన అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డానని ఒక్క అవకాశం ఇవ్వండి అని ప్రజలను విజ్ఞప్తి చేశారు.భద్రాచలం పట్టణాన్ని ముంపునుండి కాపాడుకునేందుకు కరకట్ట పునర్నిర్మాణం కోసం కృషి చేస్తానని పట్టణంలోని ప్రతి నివాస ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ నిధులను పారదర్శకంగా వినియోగిస్తానని హామీఅయన ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్,సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ఆటల పోటీల నిర్వహణ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము సందర్భంగా బుధవారం కొత్తగూడెం ఏరియా ఆద్వర్యంలో రుద్రంపూర్ ఆర్‌సిఓఏ క్లబ్ లో దివ్యాంగ ఉద్యోగులకు, కొత్తగూడెం ఏరియా పరిధిలోని దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జిఎం ఎం. షాలేం రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసర పిల్లలలో ఆత్మ స్థైర్యాన్ని నింపి వారిని ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం ఏరియా ప్రాంత దివ్యాంగులు, ఇతర దివ్యాంగులు కూడా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# అస్వస్థతకు గురైన మాజీ కౌన్సిలర్

**-పరామర్శించిన కాపు కృష్ణ, సీతాలక్ష్మి**

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**
కొత్తగూడెం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రుక్మంగధర్ బండారి అస్వస్థతకు గురై సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మంగళవారం ఆసుపత్రికి చేరుకుని వారిని పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ వేముల ప్రసాద్ బాబు, పరమేష్ యాదవ్,బి శ్రీను,హైమద్ టీబీజీకేఎస్ నాయకులు సూరజ్, తిరుపతి, అశోక్,అనుదీప్ ఉన్నారు.



# అక్రమ అరెస్టులను ఖండించిన కొట్టి

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి జిల్లా పర్యటనలో భాగంగా కొత్తగూడెం వస్తున్న నేపథ్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు ను తెల్లవారుజామున లక్ష్మీదేవిపల్లి పోలీస్ వారు గృహ నిర్బంధం చేసారు. ఈ సందర్భంగా కొట్టి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు మరియు 420 హామీలపై నిలదీస్తారని ముందస్తుగా గృహ నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఇలా పర్యటనలు చేయటం ఎన్నికల కోడ్ ను ధిక్కరించడమేనని దీనిని బి.ఆర్.ఎస్ పార్టీ పరంగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

# కీలక ఖనిజ స్వయం సమృద్ధిలో ముందుడుగు

- సింగరేణి లో బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి కీలక ఖనిజాల వెలికితీతకు ఒప్పందం
- సీఎస్ఐఆర్-ఐఎంఎంటీతో సింగరేణి సంయుక్త అన్వేషణ
- సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో కీలక ఒప్పందం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)**
సింగరేణి వ్యాప్తంగా ఉన్న బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, ఇతర కీలక ఖనిజాలను అన్వేషించి వాటిని వెలికి తీసేందుకు ప్రముఖ పరిశోధన సంస్థ సీఎస్ఐఆర్– ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్–ఐఎంఎంటీ) తో సంయుక్త భాగస్వామ్యంలో పని చేసేందుకు సింగరేణి కాలరీస్ కీలక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా సింగరేణి ప్రాంతాల్లో షేల్, మట్టి, సాండ్స్టోన్, గ్రానైట్ రాళ్లు, బొగ్గు ఫ్లై యాష్, బాటమ్ యాష్ లలో నిక్షిప్తమై ఉన్న కీలక ఖనిజాలను వెలికితీయనున్నారు. మంగళవారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించేందుకు అనుగుణంగా ఇరుపక్షాలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కీలక ఖనిజ రంగంలో పరస్పర సహకారం కోసం ఈ ఏడాది జూన్ లో తొలుత ఒక అవగాహన కుదుర్చుకున్నామని, తాజా ఒప్పందంతో ఈ ప్రాజెక్టు ప్రారంభానికి బలమైన ముందడుగు పడిందని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలోని ఓపెన్ కాస్టు గనుల్లో, ఎస్టీపీపీ నుంచి వెలువడుతున్న ఫ్లైయాష్, బాటమ్ యాష్లో, ఇక్కడి గుట్టల్లో కీలక ఖనిజాల ఉనికిని ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు.సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లై యాష్ లో కూడా వీటిని కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ ద్వారా నిర్ధారించారని తెలిపారు.సింగరేణి ప్రాంతంలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోజియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని, వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, లాభదాయకత శాతాన్ని బట్టి ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఎంటీ డైరెక్టర్ డాక్టర్ రామానుజ నారాయణ్ మాట్లాడుతూ పారిశ్రామిక వ్యర్థాల నుండి క్రిటికల్ మినరల్స్ వెలికి తీత, స్వదేశీ సాంకేతిక పద్ధతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమన్నారు. భారతదేశంలో గ్రీన్ టెక్నాలజీ కి అవసరమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, క్రిటికల్ మినరల్స్ భద్రత దిశగా ఇది గొప్ప ముందడుగు అన్నారు. ఇది లాభదాయకంగా ఖనిజాల వెలికితీత అవకాశాలకు బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పంద పత్రాలపై సి ఎస్ ఐ ఆర్ – ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్ మరియు హైడ్రో అండ్ ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుండి కార్యక్రమంలో డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు సంతకాలు చేశారు. ఈడీ ఎస్టీపీపీ చిరంజీవి, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఎక్స్ప్లొరేషన్ బి.శ్రీనివాస్, జీఎం చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ 50 వేలకు పైగా నగదు ఉంటే సీజ్

**-తహశీల్దార్ అద్దంకి నరేశ్**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**



ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు రూ 50 వేలు మించి నగదుతో ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో సరైన పత్రాలు వెంట తీసుకు వెళ్లకుంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేశ్ తెలిపారు.ఎన్నికల కోడ్ అమ లులో ఉన్న విషయం చాలా మందికి తెలియక సాధారణ పరిస్థితుల మాదిరిగా నగదుతో ప్రయాణం చేస్తే అధికారులు పట్టుకుని సీజ్ చేసే అవకాశాలు ఉన్నందున నియమాలు పాటించాలన్నారు.

# విద్యార్థులకు కచ్చితంగా మెనూ అమలు చేయాలి

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**
హాస్టల్ లలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూ కచ్చితంగా అమలు చేయాలని డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్) అశోక్ అన్నారు. మంగళవారం ఏటిడిఓ ఇల్లందు ఆఫీస్ లో ఇల్లందు పరిధిలో గల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్స్, ఎస్సీ ఆర్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్య, సంక్షేమంపై దృష్టి సారించాలని కోరారు. పాఠశాలలకు వచ్చే నిధులను, సంక్షేమ పథకాలను ఖచ్చితంగా విద్యార్థులకు అందేలా చూడాలని, 10వ తరగతి విద్యార్థులను పక్కా ప్రణాళికతో పరీక్షకు సన్నద్ధం చేయించి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా



చూడాలని తెలిపారు. ఉద్దీపకం అమలుపై కాంప్లెక్స్ హెచ్ఎం, ఎస్సిఆర్పీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల సంక్షేమం, శుభ్రత, నిధుల వినియోగ విషయంలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇల్లందు ఏటిడిఓ యు. భారతీదేవి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎస్సిఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు సమస్యలపై సిఎం రేవంత్ రెడ్డికి గుమ్మడి నరసయ్య వినతి పత్రం

**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)**
మన్మోహన్ సింగ్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేయడానికి మంగళ వారం పాల్వంచకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాజీ శాసన సభ్యులు గుమ్మడి నరసయ్య వినతిపత్రం అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి కి గుమ్మడి వివరిస్తూ, పోడు రైతుదారుల అందరికీ పట్టాలు ఇవ్వాలని, కొమరారం బోడు మండలాలను చేయాలని, చారిత్రకత కలిగిన ఇల్లందను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని, గోదావరి జలాలు సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు నియోజకవర్గంలో పాటు మహబూబాబాద్ నియోజకవర్గానికి వచ్చే విధంగా చూడాలని కోరారు. గుమ్మడి అందించిన వినతి పత్రాన్ని రేవంత్ రెడ్డి ఆసక్తికరంగా



పరిశీలించారు. అమలుఅయ్యే విధంగా కచ్చితంగా ప్రయత్నం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుమ్మడి నరసయ్య తెలిపారు.